ఆదివారం

ప్రజాశక్తి

జనవరి 25, 2004

టూరిస్ట్ గైడ్

శ్రీశైలం

సవాళ్ళ మధ్య పురోగమనం

హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం

హ్యాపీ బర్త్‌డే

(25-1-2004నుండి31-1-2004వరకు)

సందీప్
3సం॥, 25-1-2001
భవాని- శ్రీనివాస్
పిడుగురాళ్ల-గుంటూరు

కృష్ణమూర్తి
7సం॥, 25-1-1997
దుర్గ-దారబాబు
పెరవలి-ప॥గో॥

సిరి-వినయశ్రీ
1సం॥, 26-1-1997
అమరకుమారి-సత్తిబాబు
ఇంద్రపాలెం-తూ॥గో॥

డి. అనిల్‌కుమార్
2సం॥, 26-1-2002
జ్యోస్నకుమారి-దేవకుమార్
తాడేపల్లి-గుంటూరు

అసిహా-యాలిహా
8సం॥, 27-1-1996
దోర్నకల్-ఖమ్మం

మేఘన
5సం॥, 28-1-1999
మంజుల-నాగేష్
ఆరుట్ల- రంగారెడ్డి

జె. మానస
8సం॥, 28-1-1996
అరుణ-విజయ్‌కుమార్
విద్యానగర్-హైదరాబాద్

ఎం. జయంత్
1సం॥, 28-1-2002
సంగీత- నర్సింలు
పటాన్‌చెఱు-మెదక్

పి. చంద్ర కిరణ్
3సం॥, 30-1-2001
విజయ- నాగేశ్వరరావు
జంగంవారిపల్లె-ప్రకాశం

ఎర్ర మౌనికగౌడ్
3సం॥, జనవరి-2001
రమణ-కృష్ణాగౌడ్
దేవరకొండ- నల్లగొండ

అఖిల్(గుండు)
1సం॥, జనవరి-2003
పుష్ప-ఖలీల్
మహబూబ్‌నగర్

సాయికృష్ణ
శ్రీనివాస్
కోదాడ-నల్లగొండ

లీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి,
ఆదివారం అనుబంధం

మధుర స్వరాల సృష్టికర్త రామచంద్ర



11 జనవరి 2004 ఆదివారం ప్రజాశక్తి అనుబంధంలో కళాసాహితి శీర్షికన ప్రచురించిన హిందీ చలన చిత్రరంగ స్వరకర్త సి.రామచంద్ర. మధుర గీతాలకు సుమధుర స్వరాలను అందించి తన స్వరాలను వినిపించడం కోసం ఆ సృష్టికర్త దగ్గరకు తరలి వెళ్ళిన స్వరకర్త సి.రామచంద్ర గారు నిజంగా చలన చిత్రరంగానికే మకుటం లేని మహరాజు అని చెప్పడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదనిపిస్తోంది.

- మేడూరి సత్యనారాయణ, తిరువూరు, కృష్ణాజిల్లా

కవర్ పేజీ అద్భుతం



జనవరి 11, 2004 "చందమామను అందుకుందాం" అపురూప లావణ్య అద్భుత ముఖ చిత్రంతో ప్రజాశక్తి అనుబంధం అలరించింది. కవర్ స్టోరీ ఎంతో ఆశ్చర్య సంభ్రమాలతో అందించింది. డా॥ కె.ఎల్.వి.ప్రసాద్ గారి జీవితం కథ నిజ జీవితాలకు అద్దం పడుతుంది. వెంకటరత్నం గారి కుంతీదేవి వారసులు కవిత బాగుంది.

- రాంబత్రి గంగారాం, డిచ్‌పల్లి, నిజామాబాద్ జిల్లా

విధానాలు మారాలి

ఈ నెల 4వ తేదీన ప్రచురించిన కోవర్ట్ కథ వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టింది. వలస పోయిన కుటుంబాల్లో కొనసాగుతున్న జీవన విధ్వంసాన్ని, మనస్సంఘర్షణను రచయిత ఈ కథలో చాలా లోతుగా వర్ణించారు. ప్రభుత్వ విధానాలు మారాలి. ప్రజల సాధక బాధకాలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించే చర్యలు తీసుకోవాలి. అస్మదీయుల ప్రాపకం కోసం ప్రభుత్వాలు పని చేస్తే విపరీత పరిణామాలు చోటు చేసుకొనే ప్రమాదం ఉందన్న సత్యాన్ని ఈ కథ ఎత్తి చూపింది.

- షేక్ ఆలీవలి, మొగల్తూరు, ప.గో.జిల్లా

బాగుంది

4-1-04 ఆదివారం ప్రజాశక్తిలో ప్రచురించిన బాలల కథ చాలా బాగుంది. రుచిలో ప్రచురించిన ఐటెమ్స్ బాగుంటున్నాయి. మద్యపానం వల్ల అనర్థాలు బాగుంది. ఆరోగ్యంలో ప్రచురించిన ధనుర్వాతం ఆర్టికల్ వలన చాలా విషయాలు తెలిశాయి.

- పి.ఎస్.ఎస్.కిరణ్, మాణికేశ్వర్‌నగర్, హైదరాబాద్.

కథ చాలా బాగుంది

పేద ప్రజల జీవితాలను ధనవంతులు, రాజకీయ వాదులు వాడుకొని, వాళ్ళకు కావలసిన తిండి, గుడ్డ ఇవ్వలేకపోతున్నారు. పల్లెల్లో అభివృద్ధి కోసం రోడ్ల నిర్మాణ కార్యక్రమాలు చేపడుతున్నారు. కాని వారికి కావలసిన కనీస అవసరాలు లేకపోవడంతో ఆ గ్రామం వెనకబడుతుంది. జనవరి 4 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన 'కోవర్ట్' కథ చాలా బాగుంది.

- పి.రమాదేవి, చింతపట్ల, రంగారెడ్డి జిల్లా

మనలో మాట

మీసాల అలవెన్సు!

ఇతరులకు మన మీద భయభక్తులు కరువైపోతే -

మనల్ని పూచిక పుల్లమాదిరి తీసిపారేస్తారు!

సమస్తమైన వాళ్ళకీ అలుసైపోతాం. ఆఫీసులో మన హోదా పెద్దదే కావచ్చు. మన అవతారం అష్టరాలుగా వున్నప్పుడు - మనకింది వాళ్ళు మనల్ని లెక్క చెయ్యరు!

మనం ఏం చెప్పినా 'డోంట్‌కేర్ టైపు'లో తీసిపారేస్తారు!

ఆఫీసుకి ఆలిస్యంగా ఎందుకొచ్చేవని అడిగితే - ఇంటో బోర్ కొడుతోందని చెబుతారు. ఫలానా ఫైలెక్కడ అని ప్రశ్నిస్తే - వెతుక్కోండంటారు!

ఆఫీసు టైంలో-

మేట్నీకి వెళ్ళాలి పర్మిషను ఇవ్వండని అడుగుతారు!

అందుకు రూలు వప్పుకోదని గుర్తు చేస్తే - అందుకే మిమ్మల్ని పర్మిషను ఇవ్వమని అడుగుతున్నామని అంటారు! ఆఫీటైం తర్వాత - ఎంచక్కా - ఫస్టుషోకో, సెకెండు షోకో వెళ్ళమని సలహాయిస్తే, మాకు మేట్నీలే సూటవుతాయని చెబుతారు!

మడత పేచీలతో మారాం చేయవద్దని కోప్పడితే - చాల్లే ఊరుకోండని తీసిపారేస్తారు!

ఇంత రభసక్కారణం మన రూపం!

మనం దిష్టిబొమ్మలా వుంటాం!

ఈ రూపం చాలదన్నట్టు-

మన మొహాన నామాలు కూడా వుంటాయి!

మన పెర్సనాలిటీ... మన మొహాన నామాలు - ఈ రెండే మనల్ని దెబ్బతీస్తుంటాయి! మన హోదాకి ఏ మాత్రం సూటుకాకుండా వుంటాయి!

మనం ఎక్స్‌మిలట్రీ అని ఆఫీసులో అందరికీ తెలిసినా - మిలట్రీలో ఉద్యోగం మీకెవరిచ్చేరని ఆశ్చర్యంగా అడుగుతారు!

ఎప్పుడైనా తుపాకీ పట్టుకున్నారా-లేక-వీరయోధులకు వండి పెట్టడంతోనే సరిపెట్టుకున్నారా అని ప్రశ్నిస్తారు!

అంచేత -

మనం ఇతరులకు 'అలుసు'గా కనిపిస్తే - లోకం మనల్ని భోంచేయడానికి ఉత్సాహ పడుతుంది! ఇది లోకనీతి!

ఎవరి ఉద్యోగంలో ఎవరి రూపం ఎట్లా వున్నా సరిపెట్టుకోవచ్చు!

పోలీసుద్యోగంలో పోలీసు మాత్రం యముడల్లె కనిపించాలి!

ఇది రూలు!

నేరం చేసిన మనిషి - పోలీసుని చూడగానే నిలువెల్లా వణికిచావాలి! నిజం చెప్పకపోతే తనని పోలీసాయన కూరొండుకుతింటాడనే భయం కలగాలి!

అప్పుడు పోలీసడక్కపోయినా - అక్షరం తేడా లేకుండా జరిగిన కథంతా తూ.చ. తప్పకుండా చెబుతాడు!

ఈ ధర్మసూత్రం బాగా తెలిసిన పోలీసాయన పేరు మయాంక్ జైన్. మధ్యప్రదేశ్‌లో జబువా జిల్లాలో పోలీసు సూపరింటెండెంటుగా వుంటున్నాడు!

తన పరగణాలో పని చేస్తున్న పోలీసులందర్నీ మీసాలు పెంచుకోండని ఉత్తర్వులు జారీ చేసేడు. మీసాల పోషణకి ప్రత్యేకించి మీసాల అలవెన్సు కూడా ఏర్పాటు చేసేడు.

ప్రతి పోలీసూ రొయ్యి మీసాల టైపులో సొంత మీసాలు పెంచుకుని జాగ్రత్త పడితే - నేరస్థులు వణికి ఛస్తారని జైన్‌గారి ఉద్దేశం!

పోలీసు మూతి మీద మీసం - అతని చేతిలో వున్న తుపాకి కంటె పవర్‌ఫుల్ ఆయుధమని దొరవారి అభిప్రాయం!

ఈ సంచికలో . . .

ఓరా!	. . . 3
కార్టూన్ కదంబం...	. . . 4
కవర్ స్టోరీ	. . . 5
జీవనశైలి	. . . 10
బాలల కథ	. . . 11
బాలనేస్తాలు	. . . 12
ఇంతిసంగతులు	. . . 16
కచేరి	. . . 17
ఆరోగ్యం	. . . 18
పుస్తక పరిచయం	. . . 20
న్యాయసలహాలు	. . . 24

ఇంకా...

ఒకానొక రాత్రి

కథ ... 8, 9

"అరెస్టులూ - జైళ్ళూ ఉద్యమాలనావలేవు"

రియల్‌స్టోరీ... 14, 15



శ్రీశైల మల్లికార్జునుడు ఒకవైపు

వెలుగులు నింపే విద్యుత్‌ప్రాజెక్ట్ ఒకవైపు

టూరిస్ట్ గైడ్ . . . 21



తెలుగు మృతభాష కాకూడదు

కళాసాహితి . . . 22, 23

ఓరా!



తెలివైన వ్యాపారి

వ్యాపారంలో రాణించాలంటే తెలివితేటలు బాగా ఉండాలి. దేశరాజధానిలో అదీను కోటీశ్వరులు నివసించే ప్రాంతంలో కూరగాయలు అమ్మాలంటే ఎన్ని తెలివితేటలు కావాలి? ఢిల్లీలోని మయూర్ విహార్ ప్రాంతంలో కూరగాయల దుకాణం నడిపే ఒక వ్యక్తి తన వ్యాపారాన్ని పెంచుకునేందుకు మంచి మార్గం కనిపెట్టాడు. ఒక సెల్ ఫోన్ కొనుక్కుని దాని నెంబర్‌ను విజిటింగ్ కార్డుపై ముద్రించి ఆ పరిసరాల్లో అన్ని ఇళ్ళల్లో పంచాడట. తనకు ఫోన్ చేస్తే చాలు రవాణా ఖర్చుల్లేకుండా తాజా కూరగాయలు ఇంటికే తెచ్చిస్తానని అందరికీ చెప్పేసాడు. ధరల సంగతంటారా? చెప్పేదేముంది... అందరూ కోటీశ్వరులే గదా... పైగా కాలు కదపకుండా ఇంటికే తెచ్చిస్తున్నాడాయె?! ఈ సెల్ ఫోన్ మహత్యంతో అతని కూరగాయల వ్యాపారం భారీగా పెరిగి ఎంతమంది పనివాళ్ళను పెట్టుకున్నా సరిపోవడం లేదట? మరో విషయం అతనికిపుడు డబ్బు లెక్క పెట్టుకోవడానికి కూడా సమయం చిక్కడం లేదట?!!...



ఇంగ్లాండ్‌లో శ్మశానాల కొరత

జీవితాంతం కష్టపడి ఎంత సంపాదిస్తే మాత్రం ఏం లాభం? మనిషి చనిపోయిన తర్వాత పూడ్చిపెట్టడానికి మూడడుగుల వెడల్పు, ఆరడుగుల పొడవు ఉన్న స్థలం ఉంటే చాలనేది సామెత. అయితే ఇంగ్లాండ్‌లో ఎంత కోటీశ్వరులైనా చనిపోతే పాతిపెట్టడానికి స్థలం లేక మృతుల బంధువులు అల్లాడిపోతున్నారట! జటిలంగా మారుతున్న ఈ సమస్యతో ఇంగ్లాండ్ అధికార యంత్రాంగం తీవ్రంగా ఆందోళన చెందుతోంది. జనాభా పెరుగుదల, పట్టణాల విస్తరణతో కొరత రోజురోజుకు తీవ్రమవుతోంది. స్థలాల కోసం వాటికి ప్రత్యామ్నాయాల కోసం అధికారులు వెతుకులాట ప్రారంభించారు. సమస్యను పూర్తిగా తవ్వచూసిన తర్వాత అధికారులకు ఒక మహత్తర ఆలోచన వచ్చింది. శ్మశానాల్లో ప్రస్తుతం ఉన్న శవాలపెట్టెలను పక్కనపెట్టి మరింత లోతుగా గుంతలను తవ్వుతారట. పాతవాటిని లోతుగా పూడ్చిపెట్టి వాటిని మట్టితో కప్పివేసి పైన మరో దొంతరగా కొత్తగా వచ్చే శవాలపెట్టెలను పూడ్చాలని యోచిస్తున్నారట! అంటే బహుళ అంతస్థుల శ్మశానాలన్నమాట. ఇందుకోసం దేశంలో అమలవుతున్న చట్టాలను సవరించాలని అధికారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారట! అంతకంటే మరేం చేయగలరు? ప్రయోగశాలల్లో స్థలాన్ని సృష్టించలేరు కదా?!



సింహం - చిట్టెలుకలు

సింహం గర్జించిందంటే ఎంతటివారికైనా గుండెలదరక తప్పదు.. అటువంటి సింహాన్నే బోల్తా కొట్టించిన కుందేలు కథ చదివాం.. కాని రాజస్థాన్‌లోని ఒక జంతు ప్రదర్శనశాలలో ఎలుకలు సింహాలకు నిద్ర లేకుండా చేస్తున్నాయట?! తనకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతూ గోల చేస్తున్న ఎలుకల వల్ల సింహాలు అసహనంగా, అశాంతిగా ఉంటున్నాయని అధికారులు గమనించారు. అంతేగాకుండా ఎలుకల మలంతో సింహాల ఆహారం, నీరు కలుషితం అయి వాటికి జబ్బులు కూడా వస్తున్నాయట. ఈ కారణంగా మృగరాజు, రాణి సంసార జీవితానికి దూరంగా ఉంటున్నారని కూడా గమనించారట. దీంతో జంతువులను సంరక్షించే తమ జూ నుండి ఎలుకలను ఎలాగైనా తరిమివేయాలని వారు తీర్మానించుకున్నారు. ఎవరైనా తమ జూ నుండి ఎలుకలను సజీవంగా అయినా నిర్జీవంగా అయినా సరే పట్టుకుని బయట పారేస్తే ఎలుక ఒక్కింటికి రూపాయి ఇస్తామని ప్రకటించారట! ఎలుకలన్నింటినీ తోలేస్తే ఇక తమ జూలో బుల్లి సింహాల సంఖ్య పెరుగుతుందని వారి ఆశట?!

కార్టూన్ కదంబం


ఓటర్లు కాదన్సార్, మన పార్టీ నాయకులే. ఇతర పార్టీల్లోకి పారిపోకుండా ఇలా కాపాడుతున్నాం!
ఆదాల బాటలో మరికొందరు
మన ఓటర్లను కాపాడుకోవాలి: బాబు


'అభివృద్ధి'ని చూసి మా పార్టీకి ఓటెయ్యండి
ఓటు
అక్రమ ఆస్తులు
పరిశ్రమలు
వ్యాపారాలు
బాబు ఆస్తులపై విచారణ
నరు


జాతి ప్రయోజనాలు
'పెట్రోలియం'లో నూరు శాతం విదేశీ పెట్టుబడులు
బహుళ జాతి కంపెనీలు

ఓటు ఓటు
గ్రామాలకు మరిన్ని ముందస్తు వరాలు

సవాళ్ళ మధ్య పురోగమనం

హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం

అన్ని భాషల కంటే తెలుగులో టెలివిజన్ ఛానళ్ళ సంఖ్య, కార్యక్రమాలు వేగంగా పెరిగిపోతున్నాయి. ఉపగ్రహ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయటం, కేబుల్ నెట్‌వర్క్‌లు విస్తరించడంతో ఈ ధోరణి మరింత వేగాన్ని పుంజుకొంటున్నది. టీవీ కార్యక్రమాలను వీక్షించడం పిల్లల నుంచి పెద్దల వరకు ప్రజల రోజువారి జీవన కార్యకలాపాలలో విడదీయరాని ఒక భాగంగా తయారయింది. కార్యక్రమాల స్వభావం, విస్తృతి వివిధ తరగతుల ప్రజల అభిరుచులను, ఆలోచనా విధానాన్ని బలంగా ప్రభావితం చేస్తున్నాయి. వేగంగా మారుతున్న ఈ పరిస్థితులలో గతం నుండి ప్రభుత్వ ఏకైక దృశ్యమాధ్యమంగా కొనసాగుతున్న దూరదర్శన్ తన గుత్తాధిపత్యాన్ని కోల్పోయింది. ప్రభుత్వ విధాన మార్గదర్శక సూత్రాల పరిధిలో పని చేస్తూ సర్కారీ మాధ్యమంగా ఒత్తిడులకు, విమర్శలకు గురవుతూ వచ్చిన దూరదర్శన్ కూడా దృశ్యమాధ్యమ రంగంలో తన స్థానాన్ని పదిలం చేసుకోవడానికి, విస్తరించడానికి తన పనితీరును మార్చుకొనక తప్పని పరిస్థితి ఏర్పడింది. కార్యక్రమాల ప్రమాణాలను మెరుగుపరచుకొనేందుకు బయటి నుండి లభ్యమయ్యే నైపుణ్యాన్ని పొందేందుకు నియామక విధానాలను కూడా మార్చుకొంది. హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం కూడా ఈ పరిధిలో వున్నదే.

ఎం.వేణుగోపాలరావు

హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం 2002 అక్టోబర్ 23న రజతోత్సవం జరుపుకుని ప్రస్తుతం 27వ సంవత్సరంలో కొత్త మార్పులతో పురోగమిస్తున్నది. ఈ కేంద్రాన్ని 1977 అక్టోబర్ 23న అప్పటి భారత రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి ప్రారంభించారు. వాస్తవానికి, భారత ఉపగ్రహ బోధనా టెలివిజన్ ప్రయోగంలో భాగంగా తెలుగు, కన్నడ భాషలలో కార్యక్రమాలను రూపొందించేందుకు ప్రాథమిక నిర్మాణ కేంద్రంగా ఇది ప్రారంభమయింది. ఉపగ్రహ దూరదర్శన్ కేంద్రం నుండి దూరదర్శన్ కేంద్రంగా హైదరాబాద్ కేంద్రం స్థాయిని 1987 జనవరి 14న పెంచారు. రాష్ట్రంలోని దూరదర్శన్ ట్రాన్స్‌మీటర్లన్నిటిని ప్రాంతీయ నెట్‌వర్క్‌గా అనుసంధానం చేశారు. రామాంతపూర్‌లోని విశాల ప్రాంగణంలో వున్న ప్రస్తుత హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం స్టూడియో సముదాయాన్ని 1988 నవంబర్ 27న అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు, కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంతి హెచ్.కె.ఎల్.భగత్ ప్రారంభించారు. తెలుగులో ప్రాంతీయ భాషా ఉపగ్రహ సర్వీసును 1993లో ప్రారంభించారు. 2000 జనవరి మొదటి తేదీ నుంచి 24 గంటల ఉపగ్రహ ఛానల్‌గా దీనిస్థాయిని పెంచారు. అప్పటి నుండి భూకేంద్రం నుంచి ప్రసారం చేసే కార్యక్రమాలన్నిటినీ ఉపగ్రహ ఛానల్ ద్వారా ప్రసారం చేయటం ప్రారంభమైంది. 1999లో విజయవాడలో కార్యక్రమ నిర్మాణ సదుపాయాన్ని నెలకొల్పారు.

ఇలా సంస్థాగతమైన ప్రాథమిక సదుపాయాలను విస్తరించుకొంటూ, హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం నూతన కార్యక్రమాలను ప్రవేశ పెడుతూ వచ్చింది. దూరదర్శన్ ఛానల్ కార్యక్రమాలలో సమాచారం, విద్య, వినోదం మూడు ప్రధాన భాగాలు. మార్పుకోసం దూతగా, సుసంపన్నమైన వారసత్వం రక్షకునిగా, ఇంటిల్లిపాదికీ నిండైన వినోదాన్ని అందించే ప్రసార మాధ్యమంగా, హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం విస్తరణతో పాటు వైవిధ్యాన్నీ సంతరించుకొంటూ వస్తున్నది.

దూరదర్శన్-1కితోడు దూరదర్శన్-8 (సప్తగిరి) ఛానల్‌ను ప్రారంభించడంతో కార్యక్రమాల ప్రసార విస్తృతితో పాటు వైవిధ్యం కూడా పెరుగుతున్నది. ప్రభుత్వ ప్రసార మాధ్యమంగా విజ్ఞానాన్ని, విద్యను, వినోదాన్ని మేళవించి విశృంఖలతకు తావు లేకుండా, మారుతున్న ప్రేక్షకుల భిన్న అభిరుచులకు అనుగుణంగా కార్యక్రమాలలో సృజనాత్మకతను, వైవిధ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఏర్పడుతున్నది. ప్రేక్షకులకు ఆకర్షణీయంగా, ఆసక్తిదాయకంగా కార్యక్రమాలను మలచేందుకు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం కన్పిస్తున్నది. దూరదర్శన్ ముఖ్యమైన కార్యక్రమాలలో వినోదానికి సంబంధించి డైలీ, వీక్లీ సీరియల్స్‌తో పాటు తెలుగు చలన చిత్రాలను, పాటలను ప్రసారం చేస్తున్నది. ముఖాముఖి ప్రత్యక్ష ప్రసారాలలో ప్రజలతో ముఖ్యమంత్రి, డయల్ యువర్ డాక్టర్, న్యాయపరమైన సలహాలు, పన్నుల విధానం, ఉద్యోగావకాశాలు, ప్రభుత్వ శాఖల అధిపతులతో ఫోన్ ఇన్ ప్రోగ్రాం, బంధాలు-అనుబంధాలు, మనలోమాట కార్యక్రమాలున్నాయి. ప్రత్యేకంగా వివిధ తరగతుల ప్రేక్షకుల నిమిత్తం వారి అవసరాలు, అభిరుచులు, ఆసక్తి కనుగుణంగా గ్రామదర్శిని, ఆరోగ్యం, పిల్లలు, మహిళలు, శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ నృత్యం, సాహిత్యం, నాటికలు, అంజుమన్ (ఉర్దూ కవితా గోష్ఠి)

ప్రైవేటు ఛానళ్ళు మాకు పోటీ కాదు

- డి. ప్రసాదరావు, హైదరాబాద్ కేంద్రం డైరెక్టర్

ప్రైవేటు టీవీఛానల్స్ మాకు పోటీ అని మేము అనుకోవడం లేదు. మాకున్న పోటీ ప్రేక్షకులను మా వైపు తిప్పుకోవాలనే యత్నం. ప్రజోపయోగకర కార్యక్రమాలలో వినోదం ఒక భాగం. వినోదమే సర్వస్వం అనుకొంటున్న ఛానళ్ళ పోటీలో మేము లేము. వినోదం, విద్య, ప్రజాసేవ చెరిసగం వుండే విధంగా కార్యక్రమాలను ప్రసారం చేస్తూ దూరదర్శన్ ఇప్పటికీ ముందంజలో వుంది. బాగా మరుగునపడుతున్న శాస్త్రీయ సంగీతం, జానపద సంగీతం, సాహితీ విలువలు, సంస్కృతీ సౌరభాలను ముందుకు తీసుకువెళ్ళాల్సిన బాధ్యత ప్రసార భారతికి వుంది. వాటి కోసం కూడా నిత్యం కృషి చేస్తూ వున్నాము. వాటి విలువ వాటికి వుంటుంది. ఇందులో వాణిజ్యపరమైన అంశం వుండదు. వాటిని పదిలపరచి పురావస్తు భాండాగారంలో వుంచుతున్నాము. డి.కె. పట్టమ్మాళ్, బేగం అఖ్తర్ వంటి వారి సంగీతాన్ని రికార్డింగ్ చేసి సి.డి.లుగా పదిలపరుస్తున్నాము. ముందుతరాలకు మన సంగీత సంపదనందించేందుకు దూరదర్శన్ ముందుంటుంది.

అన్ని ఛానల్స్ ప్రేక్షకులను ఆకర్షించేందుకు ప్రయత్నం చేస్తాయి. వీలైనంత వరకు ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను రూపొందించేందుకు కృషి చేస్తున్నాము. శాస్త్రీయ నృత్యానికి ఆడిషన్ నిర్వహించి, ప్రమాణాలున్న వారికి కార్యక్రమాలలో పాల్గొనే అవకాశమిస్తున్నాము. అలాగే ఔత్సాహిక కళాకారులకు అవకాశమిస్తున్నాము. ఇలాంటి కార్యక్రమాలలో ఒకటి కళారంజని, మళ్ళీ మళ్ళీ పాడాలి మరొకటి, మనలో మాట మరొక కార్యక్రమం. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు వెళ్ళి అక్కడే ఆ ప్రాంత కళాకారుల కార్యక్రమాలను నిర్వహించి, చిత్రీకరిస్తున్నాము. వాటిని స్థానికులు అక్కడే చూడటానికి అవకాశం కలగటంతో పాటు, దూరదర్శన్‌లో ప్రసారం చేసినపుడు ఆ కార్యక్రమాలను ఆ ఊరి వారు చూస్తారు. ఆ విధంగా కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించే ప్రయత్నాలు చేస్తున్నాము.

సంగీతానికి ఆకాశవాణిలో, నృత్యం, నాటకాలకు దూరదర్శన్‌లో ఆడిషన్ ప్రక్రియను నిర్వహించి ఎంపిక చేస్తున్నాము. ఈ సమాచారాన్ని పరస్పరం అందజేసుకుంటున్నాము. ఎంపికైన వారి కార్యక్రమాలు వంతుల వారీగా ప్రసారమవుతాయి. నృత్యం, సంగీతాలకు సంబంధించి, జాతీయ, దక్షిణ మండలం, స్థానిక కార్యక్రమాలుగా ప్రసారమవుతున్నాయి. స్థానిక కార్యక్రమాలు వారానికి రెండు ప్రసారమవుతున్నాయి. దూరదర్శన్ వాణిజ్య ఛానల్ కాదు. ప్రజలకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యం. మా కృషిని ప్రజలు ఉపయోగించుకోవాలి. ఉదాహరణకు, ప్రతి బుధవారం డాక్టర్లతో ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. వాటిని చూసి తెలుగు భాషను మెరుగుపర్చుకోవచ్చు. ఎవరికి కావలసిన కార్యక్రమాలను వారు చూసి ఉపయోగించుకోవాలని కోరుతున్నాము.

భవిష్యత్తులో ప్రసార నాణ్యతను పెంచడానికి చాలా ముమ్మర ఏర్పాట్లు జరిగాయి. 400 కోట్ల రూపాయల వ్యయంతో ఆకాశవాణి, దూరదర్శన్‌ల సాంకేతిక పరికరాలను తాజా పరచడానికి, తాజా పరికరాలను వినియోగించుకొనడానికి మా శాఖ మంత్రి చర్యలు తీసుకొన్నారు. ప్రస్తుతం దూరదర్శన్ ప్రసారం డిజిటలైజ్ అయ్యింది. దీనితో ప్రసార నాణ్యత మెరుగైంది. దూరదర్శన్ ఛానళ్ళ ప్రసారాలను కేబుల్‌నెట్‌వర్క్‌కు అనుసంధానం చేయాలని ఎక్కడికక్కడ కేబుల్ ఆపరేటర్లను అభ్యర్థిస్తున్నాము. కొన్ని ప్రాంతాలలో వారి సహకారముంది. ఇంకా వారు సహకరించాలి.

పూనాలోని శిక్షణా సంస్థకు శిక్షణ నిమిత్తం మా సిబ్బందిని పంపుతున్నాము. ఆ సంస్థ ఇచ్చిన పెద్యూలు ప్రకారం ఎడిటర్లు, ప్రొడ్యూసర్లు, గ్రాఫిక్స్, తదితర అంశాలను చూసే వారిని శిక్షణకు పంపుతున్నాము. కార్యక్రమాల నిర్మాణంలో తాజా ధోరణులను వారు నేర్చుకొంటారు.

వంటి విస్తృత వైవిధ్యం గల కార్యక్రమాలను దూరదర్శన్ కేంద్రం ప్రసారం చేస్తున్నది.

వివిధ రంగాలలో కార్యక్రమాల సమాహారాలుగా కళారంజని, స్రవంతి, కళావని, వేదిక, వార్తావని పేర్లతో రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో జరిగిన కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నది. విద్యారంగానికి సంబంధించి టెలిస్కూల్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కార్యక్రమాలను సోమవారం నుండి శుక్రవారం వరకు, టెలికాన్ఫరెన్స్‌ను ఆదివారాలలో దూరదర్శన్ ప్రసారం చేస్తున్నది. గతంలో రోజుకు ఒకసారి మాత్రమే దూరదర్శన్ కేంద్రం తెలుగులో, ఉర్దూలో వార్తలను ప్రసారం చేసేది. ఇప్పుడు ఉదయం, సాయంత్రం 7 గంటలకు ఈ వార్తలను ప్రసారం చేయడంతో పాటు, ఉదయం 10.30 గంటలకు, సాయంత్రం 2.30, 4.30 గంటలకు, రాత్రి 9.30 గంటలకు తెలుగులో వార్తల ముఖ్యాంశాలను ప్రసారం చేస్తున్నది.

ఇంత వైవిధ్యం గల కార్యక్రమాలను చిత్రించడం, రూపొందించి, ప్రసారం చేయడం ఎంతో వ్యయ ప్రయాసలతో కూడినదే గాక, సాంకేతికంగా, వృత్తిపరంగా నైపుణ్యం, అనుభవం, సృజనాత్మకత వున్నవారి సేవలు కూడా అవసరం. ఆయా రంగాలలో నిపుణులు, అనుభవజ్ఞులైన సిబ్బందితో పాటు దూరదర్శన్ కేంద్రంలో కార్యక్రమాల నిర్మాణానికి, ఉపగ్రహ సంధాన ప్రసారాలకు అవసరమైన సాంకేతిక

ప్రాంతీయ వార్తలకు ప్రాధాన్యం

- ఆర్.వి.వి. కృష్ణారావు, న్యూస్ఎడిటర్

హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం నుండి ప్రసారమయ్యే వార్తా ప్రసారాల సంఖ్య పెరిగింది. రోజుకు తెలుగులో 6 సార్లు, ఉర్దూలో ఒకసారి వార్తలు ప్రసారమవుతున్నాయి. అదేవిధంగా ఢిల్లీ నుండి ప్రసారమవుతున్న 24 గంటల వార్తా ఛానల్‌లో హైదరాబాద్ కేంద్రం నుంచి రాష్ట్రానికి సంబంధించిన వార్తలను 10 నిముషాల పాటు ఆంగ్లంలో ఇస్తున్నాము. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి 10.00 గంటల మధ్యలో రాష్ట్రానికి సంబంధించిన వార్తలు దేశమంతటా ఆంగ్లంలో ప్రసారమవుతున్నాయి. అదిగాక, ఢిల్లీ నుండి ప్రసారమవుతున్న 24 గంటల వార్తా ఛానల్‌లో హైదరాబాద్ కేంద్రం నుంచి ప్రతిరోజూ రెండున్నర నిముషాల సేపు వివిధ అంశాలపై కథనాలను ఇస్తున్నాము. మహిళలు, యువజనులు, విద్యార్థులు, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు, గ్రామాలలో పరిస్థితులు, తదితర అంశాలపై ఈ కథనాలు ప్రతినిత్యం ప్రసారమవుతున్నాయి.

హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం నుండి ప్రసారమవుతున్న వార్తలలో హైదరాబాద్ కేంద్రంగా వున్న వార్తలకు, ఢిల్లీ నుండి వచ్చే వార్తలకు ప్రాధాన్యత ఎక్కువగా వున్నదని, జిల్లా వార్తలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఫిర్యాదులున్నాయి. జిల్లా వార్తల ప్రసారాన్ని పెంచేందుకు చర్యలు తీసుకొంటున్నాము. జనవరి మొదటి తేదీ నుంచి ప్రతి జిల్లాలో ప్రసార భారతికి కరస్పాండెంట్లు వున్నారు. వారు ఆకాశవాణికి, దూరదర్శన్‌కు సమిష్టిగా పని చేస్తున్నారు. వీడియో చిత్రాలను పంపడానికి జిల్లాల్లో స్ట్రింగర్లను కూడా ఏర్పాటు చేసుకున్నాము. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్, మరో ప్రైవేటు న్యూస్ సర్వీస్ ఛానల్ ద్వారా కూడా వీడియో చిత్రాలను ఎప్పటికప్పుడు తెప్పించే ప్రయత్నాలు చేస్తున్నాము. జిల్లా వార్తలకు ఎక్కువ ప్రాముఖ్యత, ప్రసారంలో పెరుగుదల వుంటుంది. అనేక టీవీ ఛానళ్ళు రావడంతో వార్తా ప్రసారాలలో పోటీని తట్టుకుని, ఆసక్తికరమైన తాజా వార్తలను ఎప్పటికప్పుడు సేకరించి ప్రసారం చేసే విధంగా విస్తరణ కార్యకలాపాలను చేపడుతున్నాము. వార్తలను మలచి, ప్రసారం చేసే తీరులో మార్పులకు ప్రయత్నం జరుగుతున్నది. కొద్దిరోజులలో ఈ మార్పులన్నిటి మంచి ప్రభావం కన్పిస్తుంది.

సంధియుగంలో వున్నాం

– బి.ఆర్.సి.రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్.

ప్రభుత్వ విధానం ప్రకారం సమాచారం, విద్య, వినోదం దూరదర్శన్ లక్ష్యాలు. వినోదం చివరిది. అభివృద్ధి చెందుతున్న దేశంగా ప్రజలకు సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ఆకాశవాణి, దూరదర్శన్‌లకు వుంది. వాణిజ్య పరంగా గాక ప్రజాసేవా ప్రసార మాధ్యమంగా దూరదర్శన్ మలచబడింది. గల్ఫ్ యుద్ధం అనంతరం ఉపగ్రహ ప్రసారాలతో వినోదమే ప్రాతిపదికగా విపరీతంగా టీవీ ఛానళ్ళు వచ్చాయి. దృశ్య మాధ్యమ రంగంలో బాధ్యతను విస్మరించకుండా పోటీ పడుతూ దూరదర్శన్ ప్రజల ఆశలను, అవసరాలను తీర్చేందుకు సాధ్యమైనంతగా ప్రయత్నం చేస్తున్నది.

ప్రాచీన సంస్కృతి, నాగరికత, కళలను పరిరక్షించేందుకు గతంలో రాజులు కృషి చేశారు. ఇప్పుడు దూరదర్శన్ ఆ పని చేస్తున్నది. ఒగ్గు కథ, భరత నాట్యం, బుర్రకథ, హరికథ, ఇతర కళలను కాపాడుతూ, వాటి అభివృద్ధికి పాటుపడుతున్నాము. కార్యక్రమాలలో ప్రయత్న లోపం లేదు. చేసే పద్ధతిలో లోపం వుంది. కొత్తగా వస్తున్న టీవీ ఛానళ్ళు పూర్తిగా వినోదం, వాణిజ్యపరంగా వుంటున్నాయి. వినోదం తీపి మాత్రలాంటిది. ఎక్కువైతే చెడు చేస్తుంది. విషం లాగా పని చేస్తుంది. దూరదర్శన్ చేదు గుళిక లాంటిది. మనిషికి మేలు చేస్తుంది. సమాచారం, విద్య, వినోదాల సమతుల్యతతో, వస్తువులో వైవిధ్యంతో మా కార్యక్రమాలను రూపొందించి, ప్రసారం చేస్తున్నాము. విశృంఖలతకు ఏ మాత్రం తావు లేదు. అయితే, వస్తువును అందంగా తీర్చిదిద్దలేక పోతున్నాము.

సెన్సార్ బోర్డు అనుమతించినప్పటికి, సమాజంలో బాధ్యత గల వారితో ఏర్పాటు చేసిన మా స్క్రీనింగ్ కమిటీ చూసి, వెలిబుచ్చిన అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని, తిరిగి సెన్సార్ చేసి చలన చిత్రాలను దూరదర్శన్‌లో ప్రసారం చేస్తున్నాము. ఆ విధంగా అశ్లీలతకు తావు లేకుండా, కుటుంబం అంతా చూసే విధంగా ప్రసారాలు చేస్తున్నాము. ఆసక్తికరమైన కార్యక్రమాలను ప్రజలు ఆదరిస్తారు. అశ్లీలత లేని డిస్కవరీ ఛానల్, నేషనల్ జియోగ్రఫిక్ ఛానల్ కార్యక్రమాలను ప్రజలు చూస్తున్నారు.

గుంతకల్, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, కరీంనగర్‌లలో దూరదర్శన్ తరపున జానపద ఉత్సవాలను నిర్వహించాము. జానపద కళాకారులను ఒక వేదికపైకి తెచ్చి వారి జానపద కళా ప్రదర్శనలను ప్రసారం చేశాము. పౌరాణిక నాటకాల సప్తాహాన్ని నిర్వహించాము. అంతరించిపోతున్న కళలు, సంప్రదాయాలకు జవజీవాలు పోయడానికి మా ప్రయత్నం చేస్తున్నాము. మారుతున్న ప్రేక్షకుల అభిరుచులను; దూరదర్శన్ కార్యక్రమాలపై ఆడియన్స్ రీసెర్చ్ విభాగం ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని వాటికనుగుణంగా కార్యక్రమాలను తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాము. పాతొకరోత, కొత్తొకవింత అని నానుడి. ఏమి చేయాలి, ఏమి చేయరాదనే సందిగ్ధావస్థలో సంధియుగంలో వున్నాము. మా కార్యక్రమాలపై ప్రజలు, పత్రికలు అభిప్రాయాలను తెలిపి సహకరించాలి. ప్రజల కోరికల మేరకు కొత్తదనం కోసం మా వంతు ప్రయత్నం చేస్తాం.

ప్రాథమిక సదుపాయాలున్నాయి.

హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం ఇంజనీరింగ్ విభాగం రాష్ట్రంలో జరిగే కార్యక్రమాల చిత్రీకరణ కోసం 6 బీటా కెమెరాలతో క్షేత్ర యూనిట్లను, ఏడు డిజిటల్ వీడియో కెమెరాలను ఉపయోగిస్తున్నది. అవసరమైన పరికరాలతో నాలుగు ఎడిట్ వ్యవస్థలు, రెండు ప్రివ్యూ వ్యవస్థలను కేంద్రంలో ఉపయోగిస్తున్నారు. నిర్ణీత కార్యక్రమాలను రోజంతా ప్రసారం నిమిత్తం ఇన్‌శాట్–2ఇతో అనుసంధానం చేసేందుకు ఎనలాగ్, డిజిటల్ భాగాలతో కూడిన సి12 ట్రాన్స్‌పాండర్‌ను కేంద్రంలోని ఎర్త్‌స్టేషన్‌లో ఉపయోగిస్తున్నారు. రాష్ట్రంలోను, బయట చాలా ముఖ్యమైన కార్యక్రమాలను చిత్రీకరించేందుకు 5 సిసిడి కెమెరాలు, అవసరమైన ఇతర పరికరాలతో కూడిన కలర్ ఒబి వ్యాన్‌ను దూరదర్శన్ కేంద్రం అవసరమైన చోటికి పంపుతున్నది. వివిధ దూరదర్శన్ ఛానళ్ళ ఉపయోగం కోసం ముఖ్యమైన బయటి కార్యక్రమాలను ఉపగ్రహ అనుసంధానం కోసం ఉపయోగించే డిఎస్ఎన్‌జి సెటప్ వ్యవస్థను అవసరమైన సిబ్బందితో సహా దేశంలోని వివిధ ప్రాంతాలకు హైదరాబాద్ కేంద్రం నుండి తరలిస్తున్నారు. దూరదర్శన్ ట్రాన్స్‌మిటర్లు రాష్ట్రంలోని వివిధ కేంద్రాలలో ప్రస్తుతం 100కు పెరిగాయి. రాష్ట్రంలో 82.7 శాతం విస్తీర్ణం, 89.7 శాతం జనాభా ఈ ట్రాన్స్‌మిటర్ల పరిధిలో వున్నారు.

నేషనల్ రీడర్‌షిప్ సర్వే (ఎన్ఆర్ఎస్) 2002 ప్రకారం రాష్ట్రంలో 182.6 లక్షల కుటుంబాలకు గాను టీవీలు వున్న కుటుంబాలు 87 లక్షలు (47.6 శాతం). వీటిలో కేబుల్, ఉపగ్రహ ఛానళ్ళ కనెక్షన్లు వున్న కుటుంబాలు 74 లక్షలు (85 శాతం) కాగా, కేబుల్ కనెక్షన్లు లేని టీవీలున్న కుటుంబాలు 13 లక్షలు (15 శాతం). దూరదర్శన్ సప్తగిరి ఛానల్ కార్యక్రమాలు రాష్ట్రంలోను, బయట 5.24 కోట్ల మంది ప్రేక్షకులకు అందుబాటులో వున్నాయి. వారిలో 2.95 కోట్ల మందికి రాష్ట్రంలోను, 66 లక్షల మందికి రాష్ట్రం బయట ఉపగ్రహ సదుపాయంతో ఈ కార్యక్రమాలు అందుబాటులో వున్నాయి. నెలకు దూరదర్శన్–1 ఛానల్‌లో ప్రసారమయ్యే కార్యక్రమాలలో 93 శాతం, దూరదర్శన్–8 ఛానల్‌లో ప్రసారమయ్యే కార్యక్రమాలలో 97 శాతం తెలుగు భాషలో ప్రసారమవుతున్నవే. వాటిలో దూరదర్శన్ కేంద్రంలో తయారవుతున్నవి వరుసగా 42 శాతం, 54 శాతం. ఈ కార్యక్రమాలలో సమాచారానికి సంబంధించినవి వరుసగా 27 శాతం, 37 శాతం. విద్యకు సంబంధించినవి 14 శాతం, 7 శాతం. వినోదానికి సంబంధించినవి 59 శాతం, 54 శాతం. ఉన్న వనరులు, సదుపాయాలను సద్వినియోగం చేసుకొని కొత్తవాటిని సమకూర్చుకొని కార్యక్రమాల వాసి, రాసిలను పెంచుకొని, మరింతగా ప్రేక్షకుల ఆదరణను పొందడానికి దూరదర్శన్‌కు సమృద్ధిగా అవకాశాలున్నాయి. ఆ విధమైన పురోగతిని సాధించగలమన్న విశ్వాసం హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం అధికారులు వెలిబుచ్చిన అభిప్రాయాలలో వ్యక్తమైంది. ●

ప్రత్యక్షప్రసారాలు ప్రత్యేకత కానున్నాయి

– ఈమని కృష్ణారావు, న్యూస్ కరస్పాండెంట్

1975లో సదుపాయాలు లేని పరిస్థితి నుండి ప్రస్తుతం దాదాపు తాజా సదుపాయాలన్నిటిని దూరదర్శన్ సమకూర్చుకోగలిగింది. ఒకప్పుడు వార్తా ప్రసారాల కోసం వార్తా సంస్థలు, ఆకాశవాణి వంటి బయటి వనరులపై ఎక్కువగా ఆధారపడాల్సి వచ్చేది. దూరదర్శన్‌కు వార్తా సేకరణకు ప్రాథమిక స్వంత వనరులు వుండేవి కాదు. 1988లో మొదటిసారిగా హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రానికి విలేకరులను నియమించారు. క్షేత్రంలోకి వెళ్ళి వార్తలను సేకరించాల్సిన అవసరం ఏర్పడింది. డిజిటల్ శాటిలైట్ న్యూస్ గేదరింగ్ (డిఎస్ఎన్‌జి) పరికరాలు రావడంతో ఏ ప్రాంతానికైనా వెళ్ళి వార్తలను అక్కడి నుండే దూరదర్శన్ ఛానల్స్‌కు అనుసంధానం చేసి ప్రత్యక్ష ప్రసారం చేయడానికి వీలవుతున్నది. ఏ ముఖ్య సంఘటన జరిగినా అవుట్ సైడ్ బ్రాడ్‌కాస్టింగ్ వాన్ (ఒబి) లలో డిఎస్ఎన్‌జి పరికరాలను తీసుకువెళ్ళి వాటిపై వెంటనే ప్రత్యక్ష ప్రసారం చేయడానికి వీలవుతున్నది. గత నవంబరు నెల నుండి దూరదర్శన్–2 ఛానల్‌లో 24 గంటల వార్తా ప్రసారాలు ప్రారంభం కావడంతో, టీవీ ప్రేక్షకులు అత్యధికంగా వున్న ఛానళ్ళలో దూరదర్శన్ దేశంలో రెండవ స్థానంలో నిలిచింది. వాణిజ్య ప్రకటనదారులు కూడా దూరదర్శన్ న్యూస్ ఛానల్ వైపు మొగ్గు చూపారు. త్వరలో ఈ ఛానల్ ప్రథమ స్థానంలోకి రాగలదు. దేశవ్యాప్తంగా దూరదర్శన్ ఇటీవల యువజర్నలిస్టులను న్యూస్ యాంకర్–కరస్పాండెంట్‌లుగా నియమిస్తున్నది. వీరికి తోడు స్ట్రింగర్ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకొనడంతో వీడియో చిత్రాలతో కూడిన వార్తా కథనాలను ఎక్కువగా ప్రసారం చేయడానికి సౌలభ్యం ఏర్పడింది. వార్తల ప్రసారంలో ఆకాశవాణికి గతం నుండి వున్న మార్గదర్శక సూత్రాలను దూరదర్శన్‌లో అనుసరిస్తున్నాము. వార్తల సేకరణ, సమర్పణ వాస్తవికంగా, సమతుల్యతతో ఇస్తున్నాము. అన్ని ముఖ్యమైన వార్తలను ఇవ్వగలుగుతున్నాము. విశ్వసనీయత, వాస్తవాలతో దూరదర్శన్ వార్తలంటే ప్రేక్షకులలో గౌరవం వుంది. భవిష్యత్‌లో దూరదర్శన్ వార్తా ప్రసారాలు మరింత ఆసక్తిదాయకంగా వుంటాయి. రెండు, మూడేళ్ళలో ఒబి వ్యాన్‌లతో ఎక్కడికక్కడ కార్యక్రమాలను, సంఘటనలను కవర్‌చేసి, ప్రత్యక్ష ప్రసారం చేయడం దూరదర్శన్ ప్రత్యేకత అవుతుంది. రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, వరంగల్, హైదరాబాద్‌లలో ఒబివ్యాన్‌లను ఏర్పాటు చేసి ఎన్నికల ఫలితాలను, అభ్యర్థుల ప్రతిస్పందనలను దూరదర్శన్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఎన్నికలపై ప్రత్యేక వార్తలను ప్రసారం చేయడంతో పాటు, రాజకీయ నాయకులను, సీనియర్ పాత్రికేయులను ఆహ్వానించి విశ్లేషణ కార్యక్రమాలను ప్రసారం చేయబోతున్నది. ప్రత్యేకంగా వ్యవసాయం కోసం ఈ నెల 26 నుంచి దూరదర్శన్ "కృషి" ఛానల్‌ను ప్రారంభించనుంది.

ఒకానొక రాత్రి

వానకురుస్తోంది. అలా ఇలా కాదు, కుండపోతలా కురుస్తోంది. భూమినీ ఆకాశాన్నీ కలిపేస్తూ కురుస్తోంది. ఉరకలు వేస్తూ కురుస్తోంది. రంకెలు వేస్తూ కురుస్తోంది.

ఉరుములు... పిడుగులు... మెరుపులు... ప్రబల ప్రభంజనం... పెనువర్షం... పెనుతుఫాను... చీకటి... అంతా చీకటి చీకటిగా భయానకంగా బీభత్సంగా ప్రళయంలా ఉంది.

ఎత్తయినకొండలు... లోతైనలోయలు... మహావృక్షాలు... దట్టమైన పొదలు... ఉరకలు వేసేనదీ ప్రవాహం... అంతాఒకటిగా చీకటి చీకటిలా ప్రళయాంధకారంగా విధ్వంసంగా బీభత్సంగా కనిపిస్తోంది.

మా ఇళ్లు కొండపాదాల్ని పట్టుకొని చెదిరిపోయిన పక్షిగూళ్ళలా చితికిపోయిన జీవితాల్లా పట్టుకోసం, పొట్టకోసం పోరాడుతున్నట్లు - ప్రభంజనంతో ఊపిరి పోతున్నట్లు - భయం భయంగా భయానకంగా కనిపిస్తున్నాయి.

నేను ఇంట్లో ఒంటరిగా ఉన్నాను. విద్యుత్తు ఎక్కడా లేదు. చీకటిలో కలిసిపోయి చీకటిలా వున్నాను. పెద్ద టార్చ్‌లైట్ చేతిలో పట్టుకొని కూర్చున్నాను. ఎక్కువగా వాడితే అదికూడా అయిపోయి ఆరిపోతుందని అప్పుడప్పుడు మాత్రమే వేస్తున్నాను.

ప్రళయంలాంటి చీకటిలో మిణుగురుపురుగు వెలుతురు చంద్రుడిలా కనిపిస్తోంది ! నా చేతిలోని లైట్ నాకు నా పిడికిట్లో చంద్రుడిలా కనిపిస్తోంది ! అనిపిస్తోంది ! అది జీవశక్తి ! అది జీవన పోరాటం ! మానవాళిని నడిపిస్తున్న జీవశక్తి అది ! సర్వ జీవ జాలాన్ని నడిపిస్తున్న జీవశక్తి అది ! అది మరణిస్తే అంతా మరణమే అవుతుంది ! అది సూర్యుడిలాంటిది !

భయపడుతూనే నిర్భయంగా ప్రళయంలాంటి ప్రకృతి వైపరీత్యంలోకి చూస్తూ, ప్రకృతి విధ్వంసంలోకి చూస్తూ, కూర్చున్నాను.

ఆశ్చర్యం! ఆందోళన ! అలజడి! భయం! ఎవరో తలుపు గుద్దుతున్నారు. గుండెల మీద గుద్దుతున్నట్లు భయమేస్తోంది. భయంభయంగా ఉంది. తలుపుతీయాలా ? వద్దా? ఆ ఆలోచనే లేదు ! రెండు గుద్దులుగుద్దితే విరిగిముక్కలైపోయే తలుపులు ఎంత రక్షణ ఇవ్వగలవు ?! ప్రళయంలాంటి బీభత్సంలోంచి వచ్చిన వ్యక్తిని తలుపుతీసి లోపలికి రమ్మని పిలవకుండా ఎలా ఉండగలం ?!

రెండు ప్రశ్నలకూ ఒకే జవాబుగా తలుపుతీశాను. మెరుపుల వెలుగులో అతడి మొహంలోకి చూశాను. ఎవరో తెలియదు. లోపలికి రమ్మని పిలిచాను వచ్చాడు బాగా అలసిపోయాడు. మౌనంగా కుర్చీలో కూర్చున్నాడు. మెరుపుల వెలుతుర్లో అతణ్ని చూస్తున్నాను. టార్చ్‌లైట్ వేసి మొహంలోకి పరిశీలనగా చూశాను. అతడు ఏమీ మాట్లాడలేదు. మౌనంగా ఉండిపోయాడు. అతడు ఓ యువకుడు. ధైర్యం, స్థైర్యం వున్నవాడిలా కనిపించాడు. అంత బీభత్సంలో కూడా నిబ్బరంగా నిదానంగా నిశ్చింతగా కనిపించాడు. అతణ్ని మెరుపుల వెలుతుర్లో చూస్తూ ఆశ్చర్యపోతున్నాను.

మంచినీళ్లు తెచ్చి ఇచ్చేను. గడగడ తాగేశాడు. "ఎంతో దాహం వేసింది. మంచినీళ్లు అయిపోయాయి. బురదనీరు ఎలా తాగడం ?! మెడ వెనక్కి పెట్టి నోరువిప్పి ఆకాశంలోకి చూస్తూ కొంతసేపు నిలబడ్డాను. వానచినుకులు నోట్లో పడేలా నిలబడ్డాను. నోరు తడుపుకున్నాను. కొంత దాహం తీర్చుకున్నాను. మీరిచ్చిన నీరు తాగి పూర్తిగా దాహం తీర్చుకున్నాను. ధన్యవాదాలు..." అని చల్లని వెన్నెల్లా మాట్లాడి మౌనంలోకి వెళ్లిపోయాడు.

ప్రకృతి క్రూరంగా విరుచుకుపడుతోంది... ఎక్కడో ఓ పిడుగు... ఎక్కడో ఓ కొండగుండె బద్దలైపోయింది... ఎక్కడో ఓ మహావృక్షం కూలిపోయింది...

"ప్రకృతి తన సృష్టిని తానే విధ్వంసం చేసుకొంటోంది ! మానవ సృష్టిని కూడా విధ్వంసం చేస్తోంది !...' మెరుపుల వెలుతుర్లో అతడి మొహంలోకి చూస్తూ అన్నాను.

"మీరు చెప్పింది నిజమే ! అయితే - నేనో చిన్న మాట చెప్తాను... ప్రకృతికి నియమం ఉంది. ! నైజం వుంది ! నీతి వుంది ! ప్రకృతికి అంతా ఒకటే ! అందరూ ఒకటే ! వివక్షలేదు కదా ! మరి మానవుడు ?!... వివక్షతో స్వార్థంతో విధ్వంసాన్ని సృష్టిస్తున్నాడు !... ఆ విధ్వంసం ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసం కంటే ఎంతో క్రూరాతి క్రూరమైంది... ఎంతో విధ్వంసకరమైంది...."

నేను ఆశ్చర్యపోతూ అతడి మొహంలోకి చూస్తున్నాను. ఎన్నో ఏళ్లు పరిచయమున్న వ్యక్తిలా మాట్లాడుతున్నాడు. ఎన్నో విషయాల పట్ల ఎంతో లోతైన అవగాహన వున్న వ్యక్తిలా మాట్లాడుతున్నాడు.

సున్నితంగా మృదువుగా పెదవులు కదుపుతూ అతడు నా మొహంలోకి అత్యంత గౌరవంగా, ప్రేమగా చూస్తూ మళ్లీ నోరు విప్పేడు.

"ప్రబల ప్రభంజనంలో ఇప్పుడు మనకళ్ల ముందు వృక్షాలు ఫెళఫెళమని కూలిపోతున్నట్లు, సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ప్రభంజనంలో ఎందరి బతుకులు ఫెళఫెళమని కూలిపోవడం లేదు ?!... పిడుగులు పిడుగుల్లా విరుచుకుపడుతూ కొండల గుండెల్ని చీల్చేస్తున్నట్లు - ప్రజల చూపులనీ, భూసంపదనీ, భూవనరులనూ అన్యాక్రాంతం చేయిస్తూ, దురాక్రమణలు చేయిస్తూ, ప్రజల గుండెలను చీల్చి వేయడంలేదు... వరద బురద ప్రవాహం పచ్చని చేలని ఆక్రమించి విధ్వంసం చేస్తున్నట్లు ఆరోగ్యకర సుఖజీవనానికి పనికి రాని వస్తు వ్యామోహ వరద బురద ప్రవాహంలో పచ్చని ప్రజా జీవితాన్ని విధ్వంసం చేయడం లేదు ?!... పనికిరాని వారి సేవా రంగ చరాస్తులను మన ప్రజల నెత్తి మీద రుద్దుతూ మనస్థిరాస్తులను దోచుకోవడంలేదు ?!... అప్పుల వరదలో ప్రజలను ముంచేస్తూ, పరోక్ష వలసపాలనలోకి ప్రజలను నెట్టి వేయడం లేదు ?!... ఏ బీభత్సం అత్యంత క్రూరమైంది ?!..." అతడు మండే సూర్యుడిలా కాకుండా, చల్లని చంద్రునిలా చెప్పి మళ్లీ మౌనంలోకి వెళ్లిపోయాడు.

నేను రాత్రిపూట గోధుమరొట్టెల్ని తింటాను. ఆరు రొట్టెలూ, దానికి సరిపడ కూర తయారు చేసుకొని సిద్ధంగా వుంచుకున్నాను. అలసిపోయిన ఆ యువకుడికి ఐదు రొట్టెలూ కూర ఇచ్చి, నేనొక రొట్టెను తీసుకున్నాను. " మీరు ఆకలితో ఉండిపోతారా ! ఒద్దు ! నేనొప్పుకోను !..." అని రెండు రొట్టెలు తిరిగి ఇచ్చేశాడు, ఎంతో కృతజ్ఞత తెలియజేశాడు.

వర్షం వర్షంలా కుండపోతలా కురుస్తూనే వుంది. మేఘాలు మేఘాల్లా భీకరంగా పోరాడుతూనే ఉన్నాయి. పిడుగులు పిడుగుల్లా విరుచుకుపడుతూనే వున్నాయి. మెరుపులు మెరుపుల్లా అగ్నిజ్వాలల్లా మెరుస్తూనే వున్నాయి. ప్రభంజనం ప్రభంజనంలా ప్రబలంగా వీస్తూనే ఉంది. వరద వరదలా ప్రవహిస్తూనే వుంది.

ఖాళీసీసాలను నీళ్లతో నింపి, ధన్యవాదాలు చెప్పి, బయల్దేరాడు.

" ఇప్పుడా ?!... ఈ బీభత్సంలో వెళ్లాలా ?!" " అవును ! వెళ్లాలి ! సామ్రాజ్యవాద ప్రపంచీకరణ రాజకీయ ఆర్థిక సామాజిక దురాక్రమణ తీవ్రవాదం - తీవ్రవాదాన్ని - సృష్టిస్తోంది !... సమసమాజ ప్రజాకాంక్ష జీవశక్తిలాంటిది ! జీవన పోరాటంలాంటిది ! మండే సూర్యునిలాంటిది ! మార్గాలు ఏవైనా మార్గాలు వేరైనా - ప్రజాశయం ప్రజాలక్ష్యం - ఎప్పుడూ ఒక్కటే ! ఐక్యత కంటే ఏ బీభత్సం శక్తివంతమైంది కాదు ! కాజాలదు ! ...." అని అతడు ప్రభంజనంలా ప్రభంజనాన్ని దూసుకుంటూ వెళ్లిపోయాడు.

. . .

అతడెవరో నాకు తెలీదు ! ●

✻ అంపశయ్య నవీన్

తొందరే తొందర....

"ఎటో వెళ్ళొస్తున్నట్టున్నావు?"

"అటే వెళ్ళొస్తున్న..."

"అటంటే ఎటో?"

"ఎటుంది? ఇవ్వాళ రేపు ఎక్కడ జూసినా పెళ్ళిళ్ళే కదా"

పెళ్ళికెళ్ళొస్తున్నావా? నేనూ ఓ పెళ్ళికే వెళ్ళొస్తున్నానే"

"నాకు తెలుసు... నువ్వూ పెళ్ళికే వెళ్ళొస్తున్నావని... అందుకే నీలాగే నేనూ అటే వెళ్ళొస్తున్నా అని చెప్పాను"

'పోన్లేగానీ... పెళ్ళెలా జరిగింది?"

"బ్రహ్మాండంగా జరిగింది. ఆకాశం, భూమీ దద్దరిల్లిపోయేంత బ్రహ్మాండంగా జరిగింది. ఎన్నికార్లో! ఎన్ని టూవీలర్సో! ఎంతమందో! మొత్తం మన సిటీ అంతా కదలివచ్చినట్టనిపించింది."

''అది సర్లే... నేను వెళ్ళిన పెళ్ళిక్కూడా పిచ్చిజనం వచ్చారు. ఏ పెళ్ళి చూసినా జనమే జనం... రాజకీయ పార్టీ వాళ్ళ మీటింగ్ చూసినా జనమే... దేశంలో జనాభా పెరిగిపోతున్నది గదా... పూర్వం ఓ కవి "అమెరికాలో డాలర్లు పండును... ఇండియాలో సంతానం పండును" అని చమత్కరించాడు కూడా... నువ్వెళ్ళిన పెండ్లిలో అరేంజ్‌మెంట్స్ ఎలా ఉన్నాయో చెప్పు?"

"అరేంజ్‌మెంట్స్‌కేం... గ్రాండ్‌గా ఉన్నాయి. ఎన్ని లక్షలు ఖర్చు పెట్టారోగానీ, మ్యారేజ్‌హాల్‌ని ఓ మయసభగా మార్చేశారు."

"భోజనాలెలా ఉన్నాయి?"

''భోజనాలకేం? నసాళం అదిరిపోయిందనుకో!"

"అంటే..."

''ఘాటు... యమఘాటు... ఓ కిలోమీటర్‌దాకా భోజనాల సువాసనలు వ్యాపించాయనుకో..."

"నాన్‌వెజిటేరియన్ పెట్టారా ఏమిటి?"

"అవును... నాన్‌వెజిటేరియన్ అంటే ఒక్క చికెనో, మటనో అనుకుంటున్నావా? నాన్‌వెజిటేరియన్ వంటకాల్లో ఎన్ని రకాలున్నాయో అన్ని రకాలూ చేయించారు. ఫిష్, మటన్, చికెన్, రోస్టెడ్ చికెన్, జింజర్ చికెన్, బట్టర్ చికెన్, చికెన్ బిర్యానీ, మటన్ బిర్యానీ... జనం తినలేక చచ్చారనుకో..."

ఇంతమంది జనం... ఇన్ని నాన్‌వెజిటేరియన్ డిషెస్... భోజనాల దగ్గర పెద్ద తొక్కిసలాట జరిగుంటుందే!"

"తొక్కిసలాటకాదు... పెద్ద యుద్ధమే జరిగింది... అలా అక్షింతలు పడుతుండగానే కొన్నివేల మంది ఒకేసారి భోజనాల మీద పడ్డారు. ఆర్గనైజర్స్ ఎంత ఆపుతున్నా జనం ఆగలేదు. 'బఫేసిస్టమ్ అనేదాన్ని ఎవ్వడు కనిపెట్టాడోగానీ ఒకేసారి వేలమంది డైనింగ్ హాల్లోకి చొచ్చుకుపోయి బీభత్సాన్ని సృష్టిస్తారు... నాన్‌వెజిటేరియన్ భోజనాలు వడ్డించినప్పుడు పరిస్థితి మరీ అధ్వాన్నమైపోతుంది. జనంలో దొరికిన వాడికి దొరికినంత అనే మనస్తత్వం ప్రవేశిస్తుంది. మైట్ ఈజ్ రైట్ అవుతుంది.. జనంలోకి చొచ్చుకుపోయి యుద్ధం చెయ్యలేని వాడికేమీ దొరకదు... అంత గ్రాండ్‌గా జరిగిన పెళ్ళిలో చివరికేమయ్యిందో తెలుసా?"

"ఏమయ్యిందేమిటి?"

"రెండు మూడువేల మంది ఒకేసారి డైనింగ్ హాల్లోకి చొచ్చుకుపోయారు గదా... వాళ్ళు తినడం ముగించేటప్పటికి వండిన వంటకాలన్నీ అయిపోయాయి. ఇంకో రెండు మూడు వేల మంది మిగిలిపోయారు. వాళ్ళకేమీ మిగలలేదు. డైనింగ్ హాలంతా జనం తినిపారేసిన బోన్స్‌తో, మటన్ పీసెస్‌తో నిండిపోయి భయంకరంగా తయారయ్యింది. పూర్వం రాక్షసులు మనుషుల్ని తిని వాళ్ళ బొమికల్ని అద్దెలద్దెలుగా పడేస్తుండే వాళ్ళట. ఏదో సినిమాలో చూసిన ఆ దృశ్యం గుర్తొచ్చిందంటే నమ్ము!"

"నన్నడిగితే పెళ్ళిళ్ళమీద ఇంత డబ్బు తగలెయ్యడమే పెద్ద తప్పు"

''ఉంది కాబట్టి తగలేసుకుంటున్నామంటారు.... మీరెవరు వద్దనటానికి అంటారు. మనది ప్రజాస్వామ్యం కదా... ఇష్టారాజ్యం..."

"నిజమేననుకో.... కానీ ఇదంతా అసమాన పంపకం వల్ల వచ్చిన అనర్థం!. ఉన్నవాడికే ఉన్నంత! లేనివాడికి లేనంత...."

"తినగల్గే వాడికి తిన్నంత...."

"ఇంతకూ నువ్వు తిన్నావా? లేదా? నిన్ను చూస్తుంటే భోజనం చేసినవాడిలా కనిపించడం లేదు"

"ఎక్కడి భోజనం! ఎక్కడి కథ! గొప్ప వాళ్ళ పెళ్ళి పిల్చారు కదా చంకలెగరేసుకుంటూ వెళ్ళాను... కడుపుమాడ్చుకొని వచ్చాను. అంతమంది భోజనవీరుల మధ్యలోంచి ప్రాణాలతో బయటపడ్డందుకు సంతోషిస్తున్నాననుకోండి. మీరు వెళ్ళిన పెళ్ళి ఎలా జరిగింది"?

"చాలా ప్రశాంతంగా జరిగిందోయ్... అందరికీ చక్కగా కుర్చీల మీద కూర్చోబెట్టి వడ్డించారు."

"కూర్చోబెట్టి వడ్డించారా?"

"అవును... అబ్బాయిదేమో కృష్ణాజిల్లా... అమ్మాయిదేమో మన వరంగల్ జిల్లా... అటువైపు వాళ్ళంతా కూర్చోబెట్టే భోజనాలు పెడ్తారు.... ప్లేట్లు చేతుల్లో పట్టుకొని ఎవడికి వాడే వడ్డించుకొని తినే పద్ధతి మనవైపు... మనవైపు కూడా పూర్వం అందర్నీ కూర్చోబెట్టే వంటకాలన్నీ వడ్డించేవారు.... అందరూ ప్రశాంతంగా భోజనం చేసేవాళ్ళు చేసిన వంటకాలన్నీ అందరికీ సమానంగా వడ్డించే వాళ్ళు. కానీ ఇది నవాబుల పద్ధతో, సీమదొరల పద్ధతో తెలీదుగానీ ఈ బఫే సిస్టమ్ అనేది రావడంతో ఒకేసారి చాలా మంది భోజనం చెయ్యడం సులభమవుతుందని అందరూ ఆదే పద్ధతినే అనుసరించడం మొదలెట్టారు. దాంతో జనం ఎక్కువైనపుడు తినే దగ్గర ఇలాంటి తొక్కిసలాటలు జరుగుతున్నాయి. నేను వెళ్ళిన పెళ్ళిదగ్గర ఏ తొక్కిసలాటా లేదు.... భోజనాలు కూర్చోబెట్టి పెట్టాలని పెళ్ళికొడుకు తరఫు వాళ్ళు మొదలే వప్పించుకున్నార్ట... దాంతో కూర్చోబెట్టి పెట్టటానికి కావలసిన అరేంజ్‌మెంట్స్ అన్నీ చేశారు. చక్కగా వెజిటేరియన్‌ఫుడ్ పెట్టే పనిని కేటరింగ్ వాళ్ళకు అప్పగించారట.. కూర్చోబెట్టి పెట్టినప్పుడు వడ్డించే వాళ్ళు ఎక్కువ మంది కావాలె.... అది కేటరింగ్ వాళ్ళే చూసుకుంటారు. ఒక బ్యాచ్ తర్వాత ఒక బ్యాచ్ భోజనం చెయ్యాలె కాబట్టి టైమ్ కూడా ఎక్కువే పడ్తుంది. కానీ తినే దగ్గర తొందరెందుకు? ఈ రోజుల్లో ఎవర్ని చూసినా ఏవో కొంపలంటుకుపోతున్నాయన్నట్లుగా పరిగెడుతున్నారు... తొందర... తొందర... తొందర... ఇంత తొందర ఆరోగ్యానికి మంచిది కాదు"

''ఆరోగ్యానికి మంచిది కాదని ఎవరాలోచిస్తున్నారు. ప్రతివాడు ఇవ్వాళ్ళ సంపాదన గురించి ఆలోచిస్తున్నాడు... ప్రతి నిమిషాన్నీ సంపాదన కోసమే ఖర్చు పెట్టాలన్నది ఈ తరం వారికి ప్రధాన లక్ష్యం అయిపోయింది..." ●

* యం. మదన్ మోహన్ రావు

మూర్ఖపు ప్రశ్నలు

భూపేంద్రప్రసాద్ తన ఒక్కగానొక్క కొడుకు పెళ్లి రంగరంగ వైభవంగా జరిపించాడు. కొద్దివారాల తర్వాత తన కోడలి తెలివి తేటలను పరీక్షిద్దామనుకున్నాడు. వెంటనే ఆమె దగ్గరకు వెళ్లి "మీ పెళ్లికి నేనెంత ఖర్చు చేశానో ఊహించగలవా?" అని అడిగాడు.

"ఒక ధాన్యం బస్తా ఖరీదు అయివుంటుంది" అంది ఆమె. ఆశ్చర్యంతో ఆయన అలాగే నోరు తెరుచుకుని వుండిపోయాడు. అంతకన్నా ఆమె ఏమీ అనలేదు.

"వట్టి మూర్ఖురాలు! అయ్యో కొడుకా!" అని జాలిపడ్డాడు భూపేంద్ర.

కొన్నాళ్లకు వాళ్లు ముగ్గురూ ఒక బంధువు వివాహానికి బయలుదేరారు. వాళ్లకు ఓ చావు ఊరేగింపు ఎదురయ్యింది. భూపేంద్ర ఊరేగింపులో ఒకరిని ఆపి "చనిపోయింది ఎవరు?" అని ప్రశ్నించాడు.

"చనిపోయింది కేవలం ఒక్కరా? వందమందా?" అని అడిగింది కోడలు.

దాంతో భూపేంద్ర తల తిరిగిపోయింది. ఎదుటి వ్యక్తి చెప్పే సమాధానం వినకుండానే అక్కడి నుండి కదిలాడు. అలా వాళ్లు ఒక పొలంలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీల పక్కగా వెళ్తున్నారు.

"ఈసారి పంట బాగా పండినట్టుందే" అన్నాడు భూపేంద్ర వారితో.

"ఇంతకీ మీరు ఈ సంవత్సరం పంట కోస్తున్నారా, గత సంవత్సరం పంట కోస్తున్నారా?" అని అడిగింది కోడలు.

"నీ భార్య వట్టి మూర్ఖురాలు. ఆమె మాట్లాడేది పరమ చెత్త" అన్నాడు కొడుకుతో భూపేంద్ర అసహనంగా.

"చెత్తా..!?" అన్నాడు కొడుకు.

"తెలియనట్లు నటించకు. ఆమె అడిగిన పనికిమాలిన ప్రశ్నలు నువ్వు వినలేదా?" గద్దించాడు భూపేంద్ర.

"ఆమె అడిగిన ప్రశ్నలు పైకి కనబడేంత చెత్తవి కావు. వాటి అర్థమేంటో ఆమెనే అడిగితే బాగుంటుందిగా?" అన్నాడు కొడుకు.

అప్పటికి భూపేంద్ర ఏమీ అనకుండా మిన్నకుండిపోయాడు. ఆ తర్వాత కోడలు ఒంటరిగా వున్నప్పుడు తన కొడుకు సలహా పాటించాలనుకున్నాడు. "అమ్మాయీ! ఆ చావు ఊరేగింపువాళ్లను ఒక్క శవాన్ని తీసుకెళ్తున్నారా? వంద శవాలను తీసుకెళ్తున్నారా?" అని ప్రశ్నించావు కదా. అసలు నీ ఉద్దేశం ఏమిటి?" అని అడిగాడు.

"కొంతమందిమీద ఆధారపడేవాళ్లు చాలామంది వుండొచ్చు. అలాంటి వ్యక్తి మరణించినప్పుడు, వాళ్లందరి జీవితాలు చిందరవందర అవుతాయి. ఒకరకంగా చెప్పాలంటే అతనితోపాటు వాళ్లంతా చచ్చినవాళ్ల కిందే లెక్క. అందుకే నేను వాళ్లను ఒకరిని తీసుకెళ్తున్నారా? వందమందిని తీసుకెళ్తున్నారా? అని అడిగాను" అని వివరించింది కోడలు.

"మరి ఆ వ్యవసాయ కూలీలను ఈ సంవత్సరం పంట కోస్తున్నారా? గత సంవత్సరం పంట కోస్తున్నారా? అని అడిగావు కదా. దాని అర్థం ఏమిటి?" అడిగాడు భూపేంద్ర.

"సాధారణంగా ఈ కూలీలు అప్పుల్లో వుంటారు. వాళ్లు తీరుస్తున్న అప్పు గత సంవత్సరానిదా, ఈ సంవత్సరానిదా అని అడిగాను"

"ఇంకొక్క ప్రశ్న. మీ పెళ్లికి నేను చాలా డబ్బు ఖర్చు పెట్టి ఎంతో ఘనంగా జరిపించానని తెలిసి కూడా, ఒక బస్తా ధాన్యం ఖరీదు మాత్రమే ఖర్చయ్యిందని ఎందుకన్నావు?" అడిగాడు భూపేంద్ర.

"మీరు పెళ్లికి ఉపయోగపడే ఖర్చు చేసిన దాని విలువ అంతే అవుతుంది. మిగతా ఖర్చంతా మీ డంబాచారం కోసం, ఆడంబరాల కోసం చేసిందే. అందుకే అలా అన్నాను" అంది కోడలు. దాంతో తన కోడలు మూర్ఖురాలుకాదని, మహాతెలివైనదని గట్టి నమ్మకం కుదిరింది భూపేంద్రకు.

(నేపాలీ జానపద గాథ)



స...స...సర్కస్

హలో... ఏంటి పండుగ సంగతులు? సరేకాని ఈ వారం మీకు కనిపిస్తున్న బొమ్మలో ఎవరున్నారు? నెత్తిమీద టోపీ, ముక్కుకు రంగు బంతి, ఒక చెవుకి రింగు, మెడలో వుండీ లేనట్టున్న హారం... ఎవరబ్బా ఇతను. 'ఎవరేంటండీ. జోకర్ కదూ' అంటున్నారు చాలా మంది నేస్తాలు. మీ ఊహ సరైనదే. కానీ నాకేంటి నర్కన్ కనిపిస్తోంది. కావాలంటే పుస్తకాన్ని అడ్డంగా తిప్పి చూడండి. ఒంటి చక్రం సైకిల్ తొక్కుతూ, మరో చేత్తో రింగు తిప్పుతున్న జోకర్, రెండు కాళ్లమీద నిలబడి మూతిమీద బంతి నిలబెడుతున్న కుక్క. గుర్రాలమీద పరిగెడుతున్న సిపాయిలవంటి సర్కస్ మనుషులు... అంతా కనిపిస్తున్నారు. అవునా! 'అవునండి. మీరు చెప్పింది నిజమే' అంటున్నారు కొందరు నేస్తాలు. అంతా ఈ బొమ్మ వేసిన ఆర్టిస్టు గొప్పతనమే. ఏమంటారు?

మేజిక్! మేజిక్!!

రంగులు అద్దుతారా!

చిన్నారి చిత్రకారులు



పి.నందగోపాల్ రాజు, 4వ తరగతి, ఆంధ్రా పబ్లిక్ స్కూల్, అచ్యుతాపురం.



అంతటి రజిని, 7వ తరగతి, వెలిమినేడు, చిట్యాల.

కె.ప్రమోద్‌కుమార్, 8వ తరగతి, నందివనపర్తి, రంగారెడ్డి



క్విజ్-93

1. కదిలే బంతికిగల శక్తి?

ఎ. గతిశక్తి బి. స్థితిశక్తి

2. మనం ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీని ఏ దినంగా జరుపుకుంటాం?

ఎ. గణతంత్రదినం బి. స్వతంత్రదినం

3. ఏ పక్షిలో ముక్కు పైభాగం కదలదు?

ఎ. చిలుక బి. పిచ్చుక

4. రాజమండ్రి ఏ నది ఒడ్డున వుంది?

ఎ. కృష్ణ బి. గోదావరి

5. భూమి ఎక్కడినుంచి విడిపడింది?

ఎ. సూర్యుడు బి. చంద్రుడు

6. బంగారం ఏ శిలలో దొరుకుతుంది?

ఎ. క్వార్ట్జ్ బి. బాక్సైట్

7. కుతుబ్‌మీనార్ ఎక్కడ వుంది?

ఎ. ఢిల్లీ బి. ఆగ్రా

8. ఏ రంగు వస్తువులు ఎక్కువగా ఉష్ణాన్ని గ్రహిస్తాయి?

ఎ. తెలుపు బి. నలుపు

9. 'బేంగిల్ సెల్లర్స్' రాసినదెవరు?

ఎ. సరోజినీ నాయుడు

బి. రవీంద్రనాథ్‌ఠాగూర్

10. ఈ చిత్రపటంలోని వ్యక్తి పేరేమిటి? దానిని గీచినదెవరు?

ఎ. మోనాలిసా - లియొనార్డో డావెన్సీ

బి. మోనాలిసా - పికాసో

క్విజ్ 92 కి జవాబులు

1. 366 రోజులు 2. రుతుపవనాలు 3. జపాన్ 4. హిందీ 5. సిల్వర్‌ఫిష్‌లు 6.నీటి అణువు సంకేతము 7. విశాఖదత్తుడు 8. కెనడా 9.ఆక్సిజన్ 10. గిరీష్ కర్నాడ్

క్విజ్ 91కి సరైన సమాధానాలు రాసిన వారు :

యు.యేసేబు, వి.పుల్లారావు, 10వ తరగతి, యర్రగొండపాలెం, ప్రకాశం. **కాలువ శ్రీ అనూష్య,** 5వ తరగతి, బ్రాడీపేట, గుంటూరు. **కోనెం శైలజ, పొదిలి శివనాగజ్యోతి,** 7వ తరగతి, శ్రీరాం పురం, గుడివాడ. **ఎం.విష్ణువర్ధన్‌రావు,** 5వ తరగతి, లక్ష్మీపేట, ఎమ్మిగనూరు.

కలం స్నేహం

పేరు:పిరాటి కావేరి,
వయసు : 8 సం॥
చదువు : 3వ తరగతి
హాబీలు : టీవీ చూడడం, అక్కతో గొడవపడడం, ప్రజాశక్తిలో వస్తున్న చిన్నారిపేజీ చూడడం, అందులో అడిగిన ప్రశ్నలకు జవాబులు రాసి పంపడం.
పూర్తి చిరునామా:పిరాటి కావేరి, దాటరాఫ్ వెంకటయ్య, చింతపట్ల, యాచారం, రంగారెడ్డి-501509.

పేరు: డి.సతీష్‌కుమార్,
వయసు : 12 సం॥
చదువు : 6 వ తరగతి
హాబీలు : క్యారమ్స్ ఆడడం, టీవీ చూడడం, సైకిల్ తొక్కడం, స్టాంపులు, టాటూన్ సేకరించడం.
పూర్తి చిరునామా : డి.సతీష్‌కుమార్, సన్నాఫ్ డి.తిరుపాలయ్యశెట్టి, డోర్‌నెం: 13/183సి-2, గురుగువీధి, వేంపల్లి-516329.

కాకి - ఎలుక కథ

ఓ రోజు కాకి ఎలుకను చూచి 'మిత్రమా! నాకు ఇక్కడ ఆహారం దొరకడం లేదు. చాలా కష్టంగా వుంది. రోజంతా కష్టపడినా కడుపు నిండడం లేదు. ఈ వనం విడిచి మరో ప్రదేశానికి వెళదామనుకుంటున్నాను' అంది.

దానికి ఎలుక 'కాకిబావా! ప్రదేశం మారినవారు రాణించరు. అందుకని నీ ఆలోచనలు మానుకో' అంది.

'నీవు చెప్పేది ఏమాత్రం సరిగ్గా అనిపించడంలేదు మిత్రమా! ఏనుగులు, సింహాలు, సత్పురుషులు తమ స్థానం విడిచిపెట్టలేక నాశనమవుతారు. అందుకే దండకారణ్యంలోని సరోవరంలో నాకు తాబేలు స్నేహితురాలు వుంది. అది గొప్ప ధార్మిక గుణం కలది. అక్కడకు వెళదాం' అంది కాకి.

'మిత్రమా! నీకు దూరంగా... నేను ఇక్కడ వుండలేను. కష్టమో, సుఖమో ఇద్దరం కలిసి అనుభవిద్దాం' అంది ఎలుక.

'అప్పుడు కాకి ఎలుకను వీపుమీద కూర్చోబెట్టుకుని దండకారణ్యానికి బయలుదేరింది. కాకి, ఎలుక సరోవరానికి చేరగానే మంధరుడనే తాబేలు పైకి వచ్చి కాకిని చూసింది.

'చాలా కాలానికి వచ్చావు మిత్రమా. సంతోషం' అంది తాబేలు.

అప్పుడే కాకి తనతో వచ్చిన హిరణ్యకుడిని మంధరునికి పరిచయం చేసింది. హిరణ్యకుడి గురించి మరిన్ని వివరాలు అడిగింది తాబేలు.

'మిత్రమా! హిరణ్యకా!! దేశంలో ఎన్నో పట్టణాలు వున్నా నీవు అడవిలోనే నివసించడం విడ్డూరంగా వుంది' అంది తాబేలు.

'నిజమే. తొలుత నేనూ పట్టణంలోనే వున్నాను. మొదట్లో సుఖంగానే వుంది. ఆ తర్వాత బతుకు భారమైపోయింది. అందుకే మనుషులు సంచరించని అడవికి వచ్చి వుంటున్నాను. ఆ కథ చెపుతాను విను అంటూ చెప్పడం మొదలు పెట్టింది ఎలుక.

ఆకు పురుగు

మిడతజాతికి చెందిన ఈ జీవి శరీరం ఆకులాగా వుంటుంది. అంతేకాక ఆకుపచ్చరంగులోనూ వుంటుంది. పైగా, దాని రెక్కలు ఆకులో ఈనెల్లా అనిపిస్తాయి. దీని పేరు కాటీడిడ్. తన ముంగాళ్లతో 'కాటీడిడ్' అనే శబ్దం చేస్తుంది కాబట్టి ఆపేరు వచ్చింది. ఎర్రని కళ్లు, పొడవైన స్పర్శాంగాలు వుండే ఈ జీవి చెట్లపై జీవిస్తూ ఆకుల్ని, క్రిముల్ని తింటుంది. ఇది అమెరికా ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తుంది.



* కె.ఆంజనేయులు

"అరెస్టులూ - జైళ్ళూ ఉద్యమాలనాపలేవు"

"అరెస్టులు-జైళ్ళు ఉద్యమాలను ఆపలేవు" ఈ నినాదం చరిత్రలో అనేక సార్లు రుజువైంది. ఆ నినాదం పలకడమేకాక ఆ నినాదం చేసిన మేము జైలు కెళ్ళినందుకు చాలా సంతోషపడ్డాము. మమ్మల్ని జైలుకు పంపి ఉద్యమాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దాని అధికారగణం గట్టి ప్రయత్నం చేసింది. ఆ నినాదం ఆచరణ రూపంతో మా నైతిక స్థైర్యం బలపడింది. వారి ఆలోచనలు బలహీనపడ్డాయి.

మమ్మల్ని ఎందుకు అరెస్టు చేశారు

ముఖ్యమంత్రి నోరు విప్పితే లక్షలాది ఇండ్ల స్థలాలు ఇస్తామనే వాగ్దానాల వరద పొంగిపొర్లుతుంది. ఆ మాటలు నమ్మిన వారు గుండె పగిలి చస్తున్నారేగానీ, గుడిసెలు వేసుకొనేందుకు కుంట పోరంబోకు భూమి కూడా దక్కడం లేదు. ప్రభుత్వ విధానాల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక పట్టణాలకు వలసలు పెరిగాయి. పట్టణాల్లోని మురికి వాడల్లో చిన్న చిన్న గుడిసెల్లో అద్దెకుంటూ సంపాదనలో సగ భాగాన్ని అద్దెగా చెల్లిస్తున్న అభాగ్య జీవులకు అరకుంట ఇండ్ల స్థలం ఇవ్వమని ఏండ్ల తరబడి మొత్తుకుంటున్నారు. అందుకోసం అర్జీలు, ఆందోళనలు అనేకం చేశారు. విసిగి వేసారి 2002వ సంవత్సరం డిసెంబరు 25న ఒంగోలులోని చెన్నకేశ్వరస్వామి దేవస్థానం భూమిలో పట్టణంలోని పేదలు 3 వేల మంది గుడిసెలు వేసేందుకు సిపిఎం పిలుపు మేరకు కదిలారు. ఆ భూమిలో చేరిన, 24 గంటల పాటు చుట్టూ పోలీస్ పహారాతో కదలకుండా నిర్బంధించారు. కనీసం కాల కృత్యాలకు సైతం కదలనీయలేదు. ప్రభుత్వ భూములు ఆక్రమించి చేపల, రొయ్యల చెరువులు, రియల్ ఎస్టేట్స్ కట్టుకునే వారివైపు కన్నెత్తి చూడని ప్రభుత్వం కష్టజీవుల పట్ల కర్కశంగా వ్యవహరించింది. ఉద్యమాన్ని జిల్లా స్థాయికి విస్తరింప చేయడానికి ప్రయత్నం ప్రారంభం అయిన సందర్భంలో ప్రభుత్వం దిగివచ్చింది. 3 నెలల్లో ఇండ్ల స్థలాలిస్తామని జాయింట్ కలెక్టర్ ఇచ్చిన హామీతో ఆ ఉద్యమం తాత్కాలికంగా ఆగింది. సంవత్సరం గడిచినా ఆ వాగ్దానం అడుగు ముందుకు పడలేదు. ఈలోపు ఆ స్థలాన్ని ఉద్యోగులకు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కోర్టు వివాదాల్లో కూరుకొని పోయింది. ఈ స్థితిలో పట్టణానికి సమీపంలో పాలకేంద్రానికి దగ్గర 6.5 పోరంబోకు ఎకరాల భూమిని పేదలు 3 రోజులు చెట్లు కొట్టి శుభ్రం చేశారు. ఆ స్థలంలో గుడిసెలు వేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అతి దారుణంగా లాఠీలు ఝుళిపించి 25 మందిని అరెస్టు చేశారు. గతంలో చాలాసార్లు లాఠీ దెబ్బలు తిన్నాం. కానీ పాలకవర్గానికి ఊడిగం చేస్తున్న పోలీసు అధికారుల కర్కశత్వం అత్యంత దారుణంగా సాగింది. నిరుపేదలు, నిరాయుధులైన మహిళలపై మగ పోలీసులు ప్రవర్తించిన తీరు అమానుషం. ఎటువంటి హెచ్చరికలు లేకుండా వేటాడి, వెంటాడి ముళ్ళపొదల్లో పడిన వారిని సైతం వదలకుండా చావబాదారు. మొదటి దెబ్బకే మహిళా నాయకురాలు శైలజ సొమ్మసిల్లి పడిపోయింది. యువజన నాయకుడు రమేష్‌పై ఐదుగురు పోలీసులు ఒక్క ఉదుటన దాడిచేశారు. అతనికి దెబ్బలు తగలకుండా 20 మంది మహిళలు రక్షణగా నిలబడిన తీరు అంతులేని ఆనందాన్ని కలిగించింది. విద్యార్థి నాయకుడు వెంకటరావుపై 20 మంది పోలీసులు లాఠీలతో ఒళ్ళంతా కుళ్ళబొడిచారు. అంతకంటే దారుణంగా అక్కడున్న ప్రజలు, కార్యకర్తల పట్ల పోలీసులు కూసిన కూతలు రోత పుట్టించాయి.

కోర్టుకు హాజరు పరచటంలో జాప్యం

జైళ్ళలో పెట్టినంత మాత్రాన ఉద్యమాలు ఆపగలమనే తలంపుతో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు చర్చించుకుని కావాలనే అరెస్టు చేసిన వార్ని కోర్టుకు ఆలశ్యంగా హాజరు పరిచారు.

అరెస్టు చేసిన 24 గంటల్లోగా కోర్టుకు హాజరు పరచాల్సి వుండగా 25 గంటల తరువాత హాజరు పరిస్తే జడ్జి స్పందించిన తీరు ఆశ్చర్యం కలిగించింది. పోలీసులు పెట్టిన 'ల్యాండ్ గ్రాబింగ్' (భూ ఆక్రమణ) సెక్షన్ క్రింద బెయిలు ఇవ్వచ్చో లేదో నా దగ్గర సమాచారంలేదు. ఇపుడు కోర్టు సమయం అయిపోయింది. వీర్ని 15 రోజులు రిమాండ్‌కు పంపమని సెలవిచ్చారు. ఇదేమిటా అని మేము కొంత తొట్రుపాటుకి గురయ్యాము. అరెస్టయిన వారు మొత్తం 25 మందిలో ఆరుగురు మహిళలున్నారు. వీరిలో ఆరుగురు ఇటువంటి కేసులో నెల్లూరు జైలుకు గతంలో ఒకసారి వెళ్ళి వచ్చారు. మిగిలిన వారిలో ఎక్కువ మంది జైలుకు వెళ్ళడం ఇదే ప్రథమం. ఐదుగురు అసలు పోలీస్ స్టేషన్‌కే గతంలో ఎప్పుడూ వెళ్ళలేదు. అందరినీ నెల్లూరు సెంట్రల్ జైలుకు పంపారు. జైలు లోపలికి వెళ్ళే సందర్భంలో జైలు నిబంధనలలో భాగంగా చెకింగ్ నిమిత్తం పురుషుల బట్టలు విప్పారు. ఇది చూసి మాకు తోడుగా వచ్చిన బాలకృష్ణ కంటతడి పెట్టాడు. అతన్ని చూసి మహిళలు, కొత్తగా వచ్చినవారి కళ్ళు చెమ్మగిల్లాయి. సీనియర్స్ వారికి ధైర్యం చెప్పి లోనికి తీసుకెళ్ళారు.

జైలు వాతావరణం

ఆరుగురు మహిళల్ని ఒక రూములో, మిగిలిన 19 మందిని నాలుగు రూముల్లో వేశారు. ఈ ఐదు రూముల్లో ఒక్కొక్కరు గతంలో ఈ జైలుకి వచ్చిన వారు ఉండటం మాకు బాగా ఉపయోగపడింది. ప్రతి రూములో 20 నుండి 75 మంది వరకు ఉంటారు. ఏ రూము వాళ్ళు ఆ రూములో పనులు చేయాలి. రాత్రిపూట ఒక్కొక్కరు రెండు గంటల చొప్పున నలుగురు వారి రూములలో పహారా కాయాలి. ఉదయం నలుగురు వ్యక్తులు రూము ఊడ్చాలి. నలుగురు రూముకు కావలసిన నీళ్ళు తెచ్చి డ్రమ్ములో పోయాలి. మరో నలుగురు వరండా, లెట్రిన్స్ కడగాలి. మేము రూములోకి వెళ్ళగానే అందరూ పరిచయం చేసుకున్నారు. మా కేసు వివరాలు తెలుసుకుని మాచే ఆ పనులు చేయించకుండా తామే చేస్తామని వారు అన్నారు. అందుకుగాను ఒక్కొక్క పనికి ఒక బీడీ కట్ట ఇమ్మని అడిగారు. అది జైలులో ఉన్న పద్ధతి. మేము అంగీకరించాము. రాత్రిపూట పహారా మాత్రం కాశాము. నిన్నటి రోజున కొత్తగా వచ్చిన వారిని ఈ రోజు ఉదయం జైలు సూపరిండెంట్ పరిచయం చేసుకొని వివరాలు అడుగుతారు. అలాగే మా దగ్గరకు వచ్చిన ఆయన మాతో చాలా సన్నిహితంగా మాట్లాడారు. అంతేకాక ఏమయ్యా చిరంజీవి (సిపిఎం ఒంగోలు పట్టణ కార్యదర్శి) పోయిన సారి ఐదుగురితో వచ్చి ఈ సారి ఏకంగా 25 మందితో వచ్చారే అనగానే మా అందరికీ నవ్వొచ్చింది. ఆ మాటతో జైలు వాతావరణం అనే ఆలోచన నుండి మేము బయటపడ్డాము. బెయిలు ఎప్పుడు వస్తుందో తెలియదు. కొత్తవాళ్ళు ఇంటిదగ్గర పరిస్థితిపై కొంత ఆందోళన పడ్డారు.

జైలులోకి వెళ్ళే రోజు మా పరిస్థితి

అంగలకుర్తి చిన్న బ్రహ్మయ్య పొగాకు బ్యారన్ ముఠా మేస్త్రీ. ఆయనతోపాటు కొడుకూ, కూతురూ కూడా జైలుకు వచ్చారు. తన పని ఇబ్బంది గురించి గాబరా పడ్డాడు. క్రిష్ణారెడ్డికి చిన్న చిల్లర కొట్టు వుంది. ప్రతిరోజు తనే సరుకులు, కూరగాయలు తెచ్చి వ్యాపారం చేసుకుంటాడు. షేక్ ఫజుల్ చిన్న స్కూలు నడుపుతున్నాడు. ఆ స్కూలుకి అన్నీ తానే, గణేష్ ఇత్తడి సామాన్లకు మాట్లు వేసుకుంటాడు. రిపేరుకుతెచ్చిన ఇతరుల వస్తువులు తన ఇంటి దగ్గర ఉన్నాయి. సైదు ఇల్లిల్లు తిరిగి కిరోసిన్ వ్యాపారం చేసుకుని జీవించేవాడు. శ్రీను ఒక షాపులో గుమాస్తా, కాలేషాకు ముగ్గురు పిల్లలు. ఇటీవలే అతని భార్య చనిపోయింది. ఇంటి దగ్గర పరిస్థితి ఇబ్బంది కరం. కోటి బియస్సీ చదువుతున్నాడు. ప్రాక్టికల్స్ గురించి ఆందోళన పడ్డాడు. బయటనున్న ప్రజాతంత్ర ఉద్యమం తగిన ఏర్పాట్లు చేసేందని తెలిసాక కొంత కుదుటపడ్డారు. అందరికంటే గురుస్వామి పరిస్థితి భలే ఉంది. అతను రోజుకు 10 పాన్ పరాగ్ ప్యాకెట్లు తింటాడు. మధ్యాహ్నం 12 గంటలకు నిద్రలేస్తాడు. జైల్లోకి వచ్చాక ప్యాకెట్లు లేవు. క్రమ శిక్షణగా నిద్రలేశాడు.

మహిళలు

ఆరుగురిలో శైలజ గతంలో ఒకసారి ఇదే జైలుకి వచ్చింది. మిగిలిన వారిలో విజయలత ఎన్నడూ పోలీస్ స్టేషన్‌కి కూడా వెళ్ళలేదు. ఇంటి దగ్గర భర్తకూ, పిల్లలకు కూడా జైలుకు వెళ్ళిన సమాచారం తెలియదు. మిగిలిన వారు ఉద్యమాలకు కొత్తకాకపోయినా జైలుకి రావడం కొత్తే.

జైల్లో సౌకర్యాలు

ఉదయం 6 గంటలకు టి, కాలకృత్యాలు అనంతరం టిఫిన్, 10.30 గంటలకు భోజనం, మధ్యాహ్నం 1 గంటకు టీ, తిరిగి సా. 4.30 గంటలకు భోజనం ప్రతి ఆదివారం మాంసాహారం ఉంటుంది. రోజుకు 700 గ్రాముల రైస్ పెడతారు. తలనూనె, స్నానానికి, బట్టలు ఉతుక్కునేందుకు సబ్బులు రెండు వారాలకొకసారి ఇస్తారు. తగినన్ని నీళ్ళు ఉన్నాయి. ప్రతి రూమ్‌లో టివి ఉంది. ఫ్యాన్లు, లైట్లు, నిత్యం పనిచేస్తుంటాయి. ఒక్కొక్కరికి ఒక కార్పెట్, ప్లేటు, గ్లాసు ఇస్తారు. ప్రతి దినం అర్ధగంట వ్యాయామం చేయిస్తారు. ఏదో ఒక సామాజిక విషయం బోధిస్తారు. ప్రతి దినం క్రాప్, షేవింగ్ చేస్తారు. అనారోగ్యానికి గురైతే మాత్రలు ఇస్తారు. కానీ అవిఉపయోగ పడటంలేదు. వైద్య సదుపాయం చాలా బలహీనంగా ఉంది. ప్రమాదకర వ్యాధులతో రెండు మూడు నెలలకు ఒకరు చనిపోతున్నారు. ఉ 5 గం॥ నుండి 11 గంటల వరకు, సాయంత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు అన్ని రూముల్లో వారు కలిసే వుంటారు. మిగిలిన సమయంలో ఎవరి బ్లాక్‌లో వాళ్ళు ఉంటారు. ప్రతి దినం పలుమార్లు కౌంటింగ్ చేస్తారు. బయట నుండి పచ్చళ్ళు, తినుబండారాల ప్యాకెట్లను మాత్రం అనుమతిస్తారు. శుక్ర, మంగళ వారాల్లో జైల్లోనే ఉన్న స్త్రీ, పురుష బంధు మిత్రులు కలిసి జైలర్ సమక్షంలో క్షేమ సమాచారాలు మాట్లాడుకోవచ్చు. ఆదివారం మినహా మిగిలిన దినాల్లో బంధుమిత్రులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటలలోపు తమ తమ వార్ని కలుసుకునేందుకు అవకాశం కల్పిస్తారు.

నేరస్తులకు పనులు

నెల్లూరు జైల్లో సుమారు 600 మంది ఉంటారు. వీరిలో 180 మంది నేరస్తులు శిక్ష అనుభవిస్తున్నారు. వారికి వచ్చిన వృత్తిని చేయిస్తారు. అందుకు గాను రోజుకు రు. 10 కూలి ఇస్తారు. వడ్రంగం, కుర్చీలు అల్లిక, వెల్డింగ్, టైలరింగ్, వంట చేయడం, కూరగాయలు పండించటం, అటెండర్ వర్క్ మొదలైనవి. సుమారు 40 మంది మహిళలు, 400 మంది పురుషులు రిమాండ్‌లో వున్నారు. వీరి చేత ఎటువంటి పనులు చేయించరు.

జైలులో రాజకీయ పాఠశాల

మొదటి రోజు జైలు వాతావరణం అర్థమైన తరువాత రెండవ రోజు నుండి రాజకీయ పాఠశాలను ప్రారంభించాము. భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, పార్టీ కార్యక్రమం, ఎత్తుగడల పంథా, సమాజ పరిణామంలో కులం, దోపిడీ, గతితార్కిక భౌతికవాదం, భగత్‌సింగ్, సుందరయ్య, మేజర్ జైపాల్‌సింగ్ జీవిత చరిత్రలు పార్టీ నిర్మాణం, వర్తమాన రాజకీయాలు బోధించారు.

కొసమెరుపు

జైల్లో ఉన్న వారికి మానసికోల్లాసం కోసం స్వచ్ఛంద సంస్థల వారు వచ్చి కళారూపాలు ప్రదర్శిస్తారు. ఒక రోజు వారి కళారూపాల అనంతరం మేము ఒక పాట పాడాము. దానికి హాజరైన అందరూ కోరస్ పలకగా మంచి స్పందన వచ్చింది. చివరకు జైలర్ కూడా మాతో గొంతు కలపడం కొసమెరుపు.

ఉత్తేజ పరిచిన అంశాలు

మేము జైల్లో ఉన్న సమయంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బివి రాఘవులు ఈ కేసుపై వచ్చిన వారందరితో కరచాలనం చేసి అభినందనలు తెలిపారు ఆయనను ఇలా కలుసుకుంటామని ఎవరూ ఊహించలేదు. అంతేకాక మేము ఇళ్ళ స్థలాల కోసం చేసిన ఉద్యమం నేడు రాష్ట్ర వ్యాపితంగా మార్గాన్ని చూపించిందని మా అరెస్టులకు నిరసనగా ప్రదర్శనలు, దిష్టిబొమ్మలు దగ్ధం చేశారని ఆయన చెప్పారు. ఇది చాలా సంతోషాన్ని కలిగించింది. 12 రోజుల అనంతరం బెయిల్ లభించింది. రాత్రి 9 గంటలకు ఒంగోలు చేరుకోవలసిన మేము 12 గంటలకు చేరుకున్నాము. అప్పటి వరకు మా కోసం 150 మంది నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికేందుకు రైల్వే స్టేషన్‌లో వేచి వున్నారు. ఇటువంటి స్వాగతం, ఆ సమయంలో లభిస్తుందని మేము అణుమాత్రం ఊహించలేదు. పేదలకు ఇండ్ల స్థలాల సాధన కోసం జైలుకెళ్ళిన వారికి జేజేలు, లాఠీలు, తూటాలు ఉద్యమాల నాపలేవు-అరెస్టులూ-జైళ్ళతో ఉద్యమాలు అదరవులే అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలు జైలు నుండి వచ్చిన వారికి మధురానుభూతిని కలిగించాయి.

జైలుకెళ్ళిన వారికి జైలు జీవిత అనుభవం కలిగింది. అందుకు సంతోషించారే తప్ప ఎవ్వరూ విచారించలేదు. ఇనుమడించిన ఉత్సాహంతో మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. ●

నమ్మకం

ప్రపంచ వ్యాపారం - అధికంగా - నమ్మకంతోనే జరిగిపోతోంది. ఒక దేశాన్ని మరొక దేశం... ఒక జాతిని మరోజాతి... ఒక వ్యవస్థని మరో వ్యవస్థ నమ్మడం ఒక సంప్రదాయంగా ఎంచుకుంటున్నాం!

ఎక్కడ ఎప్పుడు ఆ నమ్మకం ఏ కొంచెం సడలినా సుఖం గాలికొట్టుకుపోతుంది. అక్కడ్నించి నిత్యశంక ఎదురవుతుంది. అదొక పీడగా కలత పెడుతుంది. ఇరుపక్షాలను పట్టి పీడిస్తుంది!

దేశాల్ని విడిచిపెట్టండి- మనుషుల మధ్య కూడా ఇంతే!

నామీద అపనమ్మకం కలిగిన నాడు - నేతెచ్చిన అమృతం మీకు కాలకూట విషమ్మాదిరి కనిపిస్తుంది. తాగాలా వద్దా అని ఆలోచిస్తారు!

నన్ను మీరు గట్టిగా నమ్ముతున్నప్పుడు నేను ఇచ్చిన విషాన్ని కళ్ళుమూసుకుని తాగేస్తారు! అందుకే నమ్మకద్రోహమన్నారు!

నమ్మకం లేని చోట ద్రోహాన్ని అవకాశం చాలా తక్కువ! నమ్మకం లేని కారణంగా మనం పలు జాగ్రత్తలు తీసుకుంటాం గనక అపకారం జరిగే ఛాన్సు చాలా తక్కువగా వుంటుంది!

నమ్మినప్పుడే వస్తుంది చిక్కు!

అంచేత ఎవర్నీ నమ్మొద్దనే సిద్ధాంతం ఆరోగ్యానికి ఎంతోమంచిదని నేను చెప్పడం లేదు!

ఈ సిద్ధాంతం వల్ల కూడా ఇబ్బందులున్నాయి!

ఫలానా పని వల్ల మేలు జరుగుతుందని తెలిసి కూడా - అపనమ్మకం వల్ల అశ్రద్ధ చేసినప్పుడు - ఆ మేలు గాలికొట్టుకుపోతోంది!

కనుక-

నమ్మడం నమ్మకపోవడం అనే ఫీటు మన ఫేటుని బట్టి వుంటుందని మా కాలేజీ రోజుల్లో కనకవల్లి కవిత్వం చెబుతుండేది!

కొందరు అసలెవర్నీ నమ్మరు. కన్నతల్లయ్యేదీ కట్టుకున్న భార్య అయ్యేదీ నమ్మను గాక నమ్మనని బోర్డు కట్టుకుంటారు. బొత్తిగా నెగిటివ్ అప్రోచ్! లావాదేవీలన్నీ గుండెల్లోనే దాచుకుంటారు. చాలా గుట్టుగా వ్యవహారాలు నడిపిస్తారు. దేవుడొచ్చేది - అక్షరం బయటపెట్టరు!

అంతవరకు ఫర్లేదు!

ఇతరులు ఏం చేసినా - ఆ చర్యని అపారంగా అనుమానించి - అల్లాడిపోడం కూడా అలవాటు చేసుకుంటారు! అపనమ్మకానికి మరోపేరు అనుమానం!

నిండా నూరేళ్ల జీవితాన్ని - ఈ అనుమాన పిశాచం నిత్యం బాధిస్తూనే వుంటుంది. ఇది చేతులారా తమకి తామే చేసుకుంటున్న అపకారం!

అనుమానం పెనుభూతమన్నారు!

అసలు సిసలు భూతం ఎట్లా అఘోరించినా - అనుమానం మాత్రం నిజంగా భూతమై గుండెల్లో కూచుంటుంది! అనుక్షణం బెదరగొడుతుంది. పెరిగి పెద్దదవుతూ చెట్టంత మనిషిని పడగొడుతుంది!

ఏ ఆలోచనా సవ్యంగా నడవదు. అనుమానం తాలూకు బీజం మనసులో మొలకెత్తనే కూడదు. మొలకెత్తిందో ఇక ఆ వ్యక్తి అనుభవించే క్షోభ నరకయాతనకి నకలవుతుంది.

ఇతరులను నమ్మడం నమ్మకపోవడం అటుంచి తనని తానే నమ్మలేని మనుషులు కూడా వుంటారు.

ఇది అతి భయంకరమైన జాడ్యం!

ఈ జాడ్యమున్న మనుషులు సంఘంలో రాణించలేరు. ప్రతి చిన్న విషయాన్నీ అనుమానిస్తూ ఇతరుల దృష్టిలో చులకనవుతారు. నిత్య శంకితులై సదా చింతాక్రాంతులై నలిగిపోతూ వుంటారు.

వాళ్ళ మనసే వాళ్ళకి శత్రువవుతుంది!

వేడి చేసి దగ్గు ఎక్కువైతే క్షయ రోగమని పేరు పెట్టుకుంటారు. శుభమాంటు రైలో బస్సో ఎక్కి కూచుని - దార్లో ఎక్కడో ఆ వాహనం తలకిందులవుతుందని అనుమానిస్తారు!

ప్రయాణం పొడుగూతా ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని అల్లాడిపోతారు. అదిరే గుండెతో ప్రయాణం చేస్తూ ఆందోళనకు గురవుతుంటారే గాని - ప్రయాణంలో తారసపడే అనేకానేక ఆనందానుభూతులకు గుండెల్లో చోటివ్వరు!

వాళ్ళు సుఖపడలేకపోవడం అటుంచి - ఇతరులక్కూడా సుఖం లేకుండా చేస్తారు!

ఈ జాతి మహాశయులు భూమ్మీద ఏ శాతంలో బతుకుతున్నారోగాని - కనకవల్లి అత్తింటివారు సాక్షాత్తు ఈ టైపు మనుషులేనని తెలిసినప్పుడు కనకవల్లి దుస్థితికి కన్నీరు పెట్టుకున్నాను!

పెళ్ళి అనేది నూరేళ్ళ పంట!

దంపతుల మధ్య నమ్మకం చాలా అవసరం! అనుమానమనే 'దరిద్రం' చోటు చేసుకుంటే - ఆ పెళ్ళి నూరేళ్ళ మంటవుతుంది!

భార్య అలంకరించుకుంటే అనుమానం!

పక్కింటికి వెళితే అనుమానం!

పుట్టింటి నుంచి అనుకున్న రోజుకి అనుకున్నట్టు తిరిగిరాకపోతే అనుమానం. ఆవిడ మూమెంట్సుని వెయ్యికళ్ళతో గమనించే భర్తకి సుఖం ఎల్లాగో వుండదు!

అతన్ని కట్టుకున్న పాపానికి ఆమె కాలిపోవలసిందే కదా?

అనుమానమంటూ కలగాలేగాని సవాలక్ష భయాలతో మనిషిని కృంగదీస్తుంది!

అందుచేత -

ఒకరిమీదొకరు నమ్మకం పోగొట్టుకుని ఛస్తూ బతికేదాని కంటే - నమ్మకం పెట్టుకుని మోసపోవడమే బెటరని పెద్దలు చెబుతుంటారు!

నిజమేనేమో? ●

ప్రోగ్రెస్ రిపోర్టు 001

✻ రుక్మిణి

పొద్దున పొద్దున్నే గొర్రె ముత్తయ్య గుండెలు లవలవ చరుచుకుంటూ... అరుచుకుంటూ చప్టా దగ్గరకు పరుగెత్తుకొచ్చేసరికి యాద్గిరి, జక్కులోడు – ఒక్కసారే వులిక్కి పడిపోయారు. వాడేమో శివాలు తొక్కుతున్నాడు. పూనకం వచ్చిన వాడిలా వూగిపోతున్నాడాయె!

"అరె... అరె... ఏంపుట్టిందిరా... పొద్దున్నే పరగడుపున గ్లాసు గుడుంబా పీకినావుర! ఆగర!" జక్కులోడు గదిరించేసరికి వాడు ఆయాసపడుతూ ఆగిపోయాడు.

"వామ్మో... ఇంతకాలం నుండి నాకు అసలు మతలబు పూరాగా తెలవకపాయె... వామ్మో... ఇగనేం చేతును!" వాడ్ని యాద్గిరి కసిరి "అసలు సంగతేందో చెప్పరాదుర" అని అడిగాడు.

"మనరాష్ట్రం ఇంగ ఆగేటట్లు లేదు. అది ఇంత స్పీడుగ.. యమా అభివృద్ధితోని అట్లా ముందుకు తోసుకుపోతుందని ఇపుడే తెలిసింది. ఇంగనేనేం చేతును... నేనెంత ఎదవని!"

"ఒరే... నువ్వు సన్నాసి వెధవ్వని మాకేనాడో తెలుసుగానీ... మరింతకాలం నుండి నీకు తెలవంది ఏంది? ఇవ్వాళ్నే నీకు తెలిసింది ఏందిర... చెప్పు!" జక్కులోడు అసహనంగా అరిచాడు.

"మన రాష్ట్రం.... అభివృద్ధి... దేశంలో... కాదు... కాదు... ప్రపంచంలోనే ఫస్టుర్యాంకులోకి విరగబడి పోతుంటే నాకు తెలవకపాయె! మరింగ నేనేం చేతును... తెలవకపాయె!" మళ్ళా ఓసారి రొమ్ములు చరుచుకుని 'కుయ్యో'మని ఓ మూలుగు మూలిగాడు. ఈసారికి జక్కులోడు నిర్ఘాంతపోయి వాడ్ని చడామడా రెండు బూతులు తిట్టాడు. యాద్గిరి చేతిలోని పేపర్ని మడిచి ఓ బీడీ తీసి వెలిగించి రెండు దమ్ములు గబగబ పీకాడు.

"అరె ముత్తయ్యా... ఇన్నినాళ్ళ నుండి లేంది ఇవాళేందిర అభివృద్ధో... అభివృద్ధో అని గత్తర గత్తరగ గంతులేస్తున్నావు... అరె... అసలు అభివృద్ధంటే ఏందిరా!'' జక్కులోడు సూటిగా ముత్తయ్యను ప్రశ్నించాడు.

''మన రాష్ట్రం నెంబర్‌వన్.. మన సి.ఎం.గారు నెంబర్‌వన్ అని పత్రికలన్ని వరసపెట్టి రాసి పారేసినాయి గద! ఇవాళ్నే జరంత చూసిన..."

"నీ మొహం... తమిళనాడు, కర్నాటక లాంటి వాటి కన్నా యవసాయంలో మనం వెనకబడి పోయినాంరా... సామాజిక రంగంలో... మానవాభివృద్ధి రంగాల్లో మనంగాని మార్పులు తేలేకపోతే ఇంకా పనికి రాకుండాపోతాం! అందులోనూ మన రాష్ట్రంలో ప్రాంతాల వారీగా అభివృద్ధి పథంలో అనేక రకాల ఎక్కువ తక్కువలున్నాయిరా నాయనా...!"

ముత్తయ్య కాసింత తడబడ్డాడు.

"మొన్ననే 'సెస్' రిపోర్టు విడుదల చేసింద్రు. దాన్లో మన బండారం అంతా బట్టబయలయింది. జనాభాభివృద్ధి రేటయితే తగ్గింది గానీ... 15–59 ఏండ్ల వాళ్ళకు ఉపాధి చూపించడంలో మనం ఎంతో వెనకబడిపోయాం! మానవ వనరుల వృద్ధిలో మనది పదో స్థానం...!"

ముత్తయ్య నోరెళ్ళబెట్టాడు. జక్కులోడు చిటికెలేశాడు.

"ఒరే... ఇంకా విద్యా వైద్య రంగాల్లో మనం పెట్టాల్సినంత పెట్టడం లేదు" అని కూడా వాళ్ళు రాశారు. పరిశ్రమల వుత్పత్తి కూడా అంతంత మాత్రమేనాయె! మన రాష్ట్రంలో శిశు మరణాల విషయానికి వస్తే వెయ్యికి 66గా వున్నాయిగదా... మరి కేరళలో 14 మాత్రమే... తమిళనాడులో 52నాయె! మరి అభివృద్ధి పసిపిల్లల చావుల్లోనా...

ముత్తయ్య గుటకలు మింగాడు. "మరి జనం అభివృద్ధికాలే... ఈ పెద్ద పెద్ద రోడ్లు... కరంటు దీపాలు... కంప్యూటరు సెంటర్లు...

యాద్గిరి తల విదిలించాడు... అది అభివృద్ధి కాదురా... అసలు రంగాల్లో అభివృద్ధే నిజమైన అభివృద్ధి! మన రాష్ట్రంలో సరాసరి బతికేకాలం 62 ఏండ్లే... అంతే ఆయువు వుంది.. మరి కేరళలో 73 ఏండ్లు... మనకంటే అక్కడి ప్రజల ఆయుః ప్రమాణం అంత ఎక్కువ – అట్లాంటి అభివృద్ధిని చూడాల్రా నాయనా... అదిసరెగాని మనం ఎన్నో వూదర వుపన్యాసాలిచ్చినా కాకిలెక్కలు... గద్దకూడికలు కూడి చూపించినా అక్షరాస్యతా రేటులో దేశంలోనే మన రాష్ట్రం 22వ స్థానంలో ఇరుక్కుపోయి వుందిరా తంద్రీ... సెస్ లెక్కలివి. నావి నీవి కావు. ఉద్యోగ వుపాధి కల్పనా రంగంలోని అభివృద్ధి రేటు దేశంలో ఒక శాతం అయితే మన రాష్ట్రంలో 0.3 శాతం మాత్రమే – పదిరోజులు టీవీ ఛానల్స్‌లో అభివృద్ధి బాకాలు... ఆ గందరగోళం లెక్కలుగానీ చూశావేమో... అట్లా నీ బుర్రంతా మకిలిబట్టి ఖరాబై పోయింది. నీ వీపు నీవే చరుచుకుంటూ వుంటే వచ్చే లాభం ఏం లేదురా ముత్తయ్యా...

యాద్గిరి మాట ముగించేలోగానే దూరంగా ముత్తయ్య భార్య బండబూతులు తిట్టుకుంటూ బజారువెంటపడి వాళ్ళ పదేళ్ళ పోరగాడ్ని తరుముకుంటూ వస్తోంది. వాడు ఎగురుతూ గంతులేస్తూ ఆవిడ చేతికి చిక్కకుండా తప్పించుకుని బయటపడి ఎగురుతూ వచ్చి చప్టామీదికి చెంగున ఎగిరి గెంతి జక్కులోడి వెనక నక్కి దాక్కున్నాడు. ఆవిడ ఆయాస పడుతూ వచ్చి మొగుడి మీదకు ఒంటికాలు మీద లేచింది.

"బాగుందయ్య నీ బండారం.. పోరడ్ని రోజు సరిగ్గ బడికి పోరా అంటే పోకుండానే... ఊరంతా బలాదూర్ తిరుగుడాయె... నీకస్సలు పట్టదాయె... ఇంగవాడు చేతికి వచ్చేదెట్ల...?

"అరె...వాడికేమయిందే... నీ కొడుకు మంచి తెలివైన ఫస్టాసు మనిషి... అరె... చూస్తుందు... ఇంజనీరింగు... హైటెక్ ఇంజనీర్ని చేస్తగాని, జరనువు లొల్లి చేసుడావు!'' ముత్తయ్య భార్యను సముదాయించాడు.

"సర్సరె... సంబడం... వాడు మరి బడి ఎగ్గొట్టి గోలిబిళ్ళలు ఆడతాండు. మొన్న ఆర్నెల్ల పరీక్షలు కూడా సరిగ్గరాయలేదని పంతులుగారు కలిసీ చెప్పిందు. జర ఆ సంగతి నువు కసుక్కుంటవా... నన్ను తేల్చుకోమంటవా...!" ఆవిడ ఒక ఘీంకారనాదం చేసింది.

"అరె... మన పిలగాడు ఫస్టాసు... వాడికి పరీక్షలో మార్కులు సరిగ్గా రావన్న పంతులు గారికి బుద్ధిలేదు – మన పిలగాడంటే కడుపుమంట.... లేని మాటలన్ని చెప్తరు...!" ముత్తయ్య మొండిగా కొడుకును వెనకేసుకుని భార్య మీదికి ఎగబడ్డాడు.

"వాడి తెలివి... నీ తెలివి తెల్లారినట్లే వుంది. ముందు వాడి పరీక్షల మార్కులట... గవి చూడు మగడా!" ఆవిడ పెటపెట మెటికలు విరిచింది.

"నీకేందే... నాకన్నీ నూటికి నూరు మార్కులు వచ్చినై... మాస్టారుకు నేనంటే ఎందుకో కోపం... చూస్కో... ప్రోగ్రెస్ రిపోర్టు కూడా ఇచ్చింద్రు... చూస్కో!" పిల్లవాడు అనడంలో జక్కులోడు వాడి చేతిలోని ప్రోగ్రెస్ రిపోర్టు అందుకుని చూశాడు. చూసినాక వాడికి మతిపోయింది. అన్ని సబ్జక్టుల్లో నూటికి నూరుమార్కులు వచ్చి వున్నయి. అయితే ముత్తయ్య పుత్రరత్నం చేసిన చిన్నపొరపాటు ఏమిటంటే – తనకు వచ్చిన సున్నా మార్కులకు ఎడం వేపు మరోసున్నా ఒకటి అంకె తగిలించడానికి బదులుగా ఏకంగా కుడిప మరోసున్నా, ఒకటి అంకె 001 అని తగిలించి ఊరుకున్నాడాయె! అది చూసినాక మరింక యాద్గిరి బీడీ విసిరేసి పెద్దపెట్టున నవ్వుకు తగులుకున్నాడు గదా! ముత్తయ్య కూడా నవ్వక తప్పలేదు.

"అభివృద్ధంటే మార్పు – ఏం చేస్తాం... మన రాష్ట్ర అభివృద్ధి అంకెలలాగానే ఇది కూడా రివర్స్‌గేర్‌లోనే వుంది. లెక్కలకు లెక్కలు... అభివృద్ధి శూన్యం...!

ముత్తయ్య భార్య అర్థంగాక మిటుకూ మిటుకూ వింటుంది.! ●

గుండె ఆరోగ్యమే మన ఆరోగ్యం



డాక్టర్ ఆర్.మురళీబాబూరావు,
ఎమ్.డి., డి.ఎమ్.

మానవ శరీరంలోని రక్త ప్రసరణ వ్యవస్థ, అందులోనూ, ముఖ్యంగా గుండెకు సంబంధించిన వ్యాధులు-చికిత్స అధ్యయన శాస్త్రాన్ని 'కార్డియాలజి' అంటారు. నిజానికి కార్డియాలజి ఆవిర్భావం హృదయ రోగులకు వరమనే చెప్పాలి. ఈ విభాగం గత ఏడెనిమిది దశాబ్దాలుగా దినదిన ప్రవర్ధమానమవుతూ, నేడు వైద్యశాస్త్రంలో అతి ముఖ్య విభాగంగా పేరొంది, వేలాది హఠాత్ మరణాలను ఆపగలుగుతోంది. జనరల్ మెడిసిన్‌లో ఎం.డి. చేసిన వారు, కార్డియాలజీలో డిఎం సూపర్ స్పెషలైజేషన్ చేయడానికి అర్హులవుతారు. ఒక్క మన రాష్ట్రంలోనే ఏటా ఐదారు మంది కొత్త కార్డియాలజిస్టులు పుట్టుకొస్తున్నారు. మరింతగా ప్రజలకు అందుబాటులోకి వస్తున్నారు.

సాధారణంగా వచ్చే హృదయ సంబంధ వ్యాధులు

సాధారణంగా మనం చూసే గుండెజబ్బులను కంజెనిటల్ వ్యాధులు, అర్జిత (ఎక్వైర్డ్) వ్యాధులు అని రెండు రకాలుగా విభజించవచ్చును. కంజెనిటల్ వ్యాధులంటే, పుట్టుకతో వచ్చేవి ప్రతి నూరు మందిలో ఒకరు పుట్టుకతోనే గుండె జబ్బుతో పుడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. వీటిలో ముఖ్యంగా గుండె గదుల మధ్య రంధ్రాలుండడం, తల్లి గర్భంలోనే కలిసి పోవలసి రక్తనాళాలు పుట్టిన తర్వాత కూడా కలిసిపోకపోవడం, (ఫాల్లటోటెట్రాలజి అండ్ పేటెంట్ డక్టస్ ఆర్టిరియోసిస్ (పిడిఎ)) వంటివి పేర్కొనదగినవి.

అర్జిత వ్యాధులలో పేర్కొనదగినవి ఏమంటే రుమాటిక్ గుండె జబ్బు, రక్తపోటు, గుండెపోటు, ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్, హృదయ కవాట సంబంధ వ్యాధులు, గుండె పెరగడం (కార్డియో మయోపతి) గుండె కొట్టుకోవడంలో మార్పులు (హార్ట్‌బ్లాక్స్) మొదలైనవి.

పుట్టుకతో వచ్చే గుండె జబ్బులకు కారణాలు

మేనరికపు వివాహాల వలన పుట్టే సంతానంలో గుండె జబ్బులు ఎక్కువగా వస్తున్నాయి. మన దేశంలో బడుగు, బలహీన వర్గాలలో మేనరికపు వివాహాలు ఎక్కువగా జరుగుతుంటాయి. మేనరికపు వివాహం వలన ప్రధానంగా గుండె జబ్బులతో పాటు పలు ఇతర జబ్బులు కూడా వచ్చే అవకాశాలు వున్నాయి. అందువలన మన దేశంలో మేరికపు వివాహాలు రద్దు చేసే చట్టాన్ని తేవాలి. రకరకాల వైరస్, ఇన్‌ఫెక్షన్‌లు కొన్ని రకాల పెయిన్ కిల్లర్లు, టెట్రాసైక్లిన్ ఏంటీ బయోటిక్‌లు గుండె జబ్బులకు కారణమవుతున్నాయి. గర్భిణీ స్త్రీలలో అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి నియంత్రణలో లేకపోయినా పుట్టే సంతానానికి గుండె జబ్బులు వస్తాయి. పిండ నిర్మాణంలో క్రోమోజోము అసాధారణ (క్రోమోజోమ్ అబ్‌నార్మాలిటీస్) వల్ల కూడా గుండె జబ్బు రావడానికి అవకాశాలు ఉన్నాయి. కొన్ని రకాల గుండె జబ్బులు, గుండెలో రంధ్రాలు (వెంట్రుకల్ సెప్టల్ డిస్టెక్ట్-వి.ఎస్.డి.) వంటి లోపాలు వయస్సు పెరిగే కొద్దీ అవే సర్దుకొంటాయి.

ఏమైనా గర్భవతులు వీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ముఖ్యంగా యుక్త వయస్కులైన బాలికలందరూ 'రుబెల్లా' వ్యాక్సిన్ తీసుకోవాలి. గుండెజబ్బుతో పుట్టిన పిల్లల ఆరోగ్య విషయానికి వస్తే, గుండెలో గల ఆయా లోపాలను బట్టి కొందరు పుట్టిన మొదటి నెలలోనే మరణిస్తున్నారు. సంవత్సరం లోపు కొందరు, ఐదు సంవత్సరాల లోపు మరికొందరు చనిపోతున్నారు. గుండె నిర్మాణంలో గల ఈ లోపాల కారణంగా చెడు రక్తం, మంచి రక్తం కలిసిపోయి శరీరంలో ప్రసరించడం వల్ల శరీరానికి నీలం రంగు వస్తుంది. ఇటువంటి పిల్లల్నే 'బ్లూ బేబీలు' అంటుంటారు. వయస్సు పెరుగుతున్న కొద్దీ కొందరిలో ఈ లోపాలు వాటంతట అవే సర్దుకుంటాయి. కొందరికి ఆపరేషన్ చేయడం ద్వారా సాధారణ ఆరోగ్యాన్ని ఇవ్వవచ్చు. కొందరిలో అయితే లోపాలను సరిదిద్దడం సాధ్యం కాకపోవచ్చు.

రుమాటిక్ గుండెజబ్బు అంటే....

ఇది 'బీటా హీమోలైటిక్ స్ట్రెప్టోకోకై' అనే బ్యాక్టీరియా వల్ల సంక్రమించే వ్యాధి. కాని ఇది ప్రత్యక్షంగా గుండెకు సంక్రమించే వ్యాధి కాకపోవడం వల్ల, ఆ జబ్బు విషయంలో చాలా మంది మోసపోతున్నారు. ఇది ఎక్కువగా 5-15 సవత్సరాల వయస్సు గల పిల్లల్లో వస్తుంది. గొంతునొప్పి, జ్వరంతో సాధారణంగా ప్రారంభమవుతుంది. ఈ జ్వరాన్ని రుమాటిక్ ఫీవర్ అంటారు. కొందరిలో కీళ్ళు కూడా వ్యాధికి గురవుతాయి. దీనినే పాలీ ఆర్థ్రైటిస్ అంటారు. ఈ వ్యాధి క్రిములు శరీరంలోకి కొన్ని విషపదార్థాలను విడుదల చేస్తాయి. ఈ పదార్థాలు క్రమంగా గుండెపై ప్రభావం చూపించడం ప్రారంభించి, ఆ వ్యక్తులలో 20-30 సంవత్సరాల వయస్సులో గుండె కవాటాలను పాడు చేస్తాయి. దానినే రుమాటిక్ వాల్యులార్ స్టెనోసిస్ అంటారు. రుమాటిక్ గుండెజబ్బు అని దీనినే వ్యవహరిస్తారు.

రుమాటిక్ ఫీవర్ వచ్చాక 4, 5 సంవత్సరాల తర్వాత గుండె కవాటాలకు ఎఫెక్ట్ అవుతాయి. వీటిని నివారించేందుకు రుమాటిక్ ఫీవర్‌కు గురైన వ్యక్తులు కార్డియాలజిస్ట్ పర్యవేక్షణలో మూడు వారాలకు ఒకసారి లాంగ్‌యాక్టిన్, పెన్సిలిన్ ఇంజక్షన్‌లను కొంతకాలం పాటు తీసుకోవాలి. దీనివలన వాల్వ్ డ్యామేజ్‌ను నివారించవచ్చు. రుమాటిక్ ఫీవర్ ఎక్కువగా మురికి వాడల్లో నివసించే పేదవారికి, అపరిశుభ్రమైన మురికి ప్రాంతాలలో నివసించే బడుగు వర్గాల వారికి ఎక్కువగా సోకుతుంది. మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారికి ఇది చాలా తక్కువగా కనిపిస్తుంది. ప్రభుత్వం దేశం మొత్తం మీద పేద ప్రజలకు పెనిడ్యూర్ ఇంజక్షన్‌ను అందించాలి.

భారతదేశంలో అరవై లక్షల మంది ఈ జబ్బుతో బాధపడుతున్నారని అంచనా. ఏది ఏమైనా చిన్న పిల్లల్లో జ్వరం, గొంతునొప్పి, కీళ్ళవాపులు, నొప్పులు వంటి లక్షణాలను ఏ మాత్రం అశ్రద్ధ చేయకూడదు. సాధారణ పెన్సిలిన్ మందుతోనే, ప్రాణాంతక భవిష్యత్ గుండె జబ్బులను పూర్తిగా నియంత్రించవచ్చు.

ప్రజలు ఈ వ్యాధి విషయంలో జాగ్రత్త వహించి క్వాలిఫైడ్ వైద్యుని దగ్గర వైద్యం చేయించాలి. లేకపోతే 'గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకున్నట్లే' అవుతుంది. ఒకసారి వ్యాధి తీవ్రతను బట్టి వాల్వొటమీ, వాల్వ్‌రిప్లేస్‌మెంట్ వంటి శస్త్రచికిత్సలు తప్పనిసరి అవుతాయి. ఇవి ఖరీదైనవేకాక, అందరిలోనూ విజయవంతం అవుతాయని చెప్పడం సాధ్యం కాదు.

"ఎథిరోస్క్లీరోసిస్" అంటే ....

రక్తంలోని అధిక కొవ్వు పదార్థాలు కొలెస్ట్రాల్ రూపంలో రక్తనాళాల గోడలలో పేరుకుపోయి రక్తనాళాల వ్యాసాన్ని తగ్గించేస్తాయి. దీనినే శాస్త్రీయ పరిభాషలో "ఎథిరోస్క్లీరోసిస్" అంటారు. ఎథిరోస్క్లీరోసిస్‌కు ప్రధాన కారణం రక్తంలో ఎక్కువ కొలెస్ట్రాల్ వుండడమే. ఇది ముఖ్యంగా రక్తంలో నాలుగు రూపాలలో వుంటుంది. ఇవి. ఖైలోమైక్రాన్‌లు, హైడెన్సిటీ లైపోప్రోటీన్, లోడెన్సిటి లైపో ప్రోటీన్, వెరీలో డెన్సిటీ లైపోప్రోటిన్‌లు. వీటిలో లోడెన్సిటీ లైపోప్రోటీన్ ఎక్కువగా పెరిగిన వారిలో ఎథిరోస్క్లీరోసిస్ చాలా ఎక్కువ. ఆహారంలో కొవ్వు

పదార్థాలను తగ్గించుకోవడం ద్వారా రక్తంలోని కొలెస్ట్రాల్‌ను అదుపులో పెట్టుకోవచ్చు. రక్తంలో కొవ్వు శాతం పాశ్చాత్య దేశాలలో 200 మిల్లీగ్రాములుగా, ఆసియా దేశాలలో 160 మిల్లీగ్రాములుగా కటాఫ్ లిమిట్‌గా నిర్ణయించారు.

గుండెపోటుకు కారణాలు?

గుండెకు ప్రధానంగా రెండు రక్తనాళాలు రక్తాన్ని సరఫరా చేస్తాయి. వీటినే కరోనరీ రక్తనాళాలుఅంటారు. ఇవి 'అయోటా' నుంచి ఆవిర్భవిస్తాయి. ఈ కరోనరీ రక్తనాళాలు, ఎథిరోస్క్లిరోసిస్ కారణంగా మూసుకుపోవడం వల్లగాని, ఎథిరోస్క్లి రోటిక్ ప్లేక్ రక్తనాళంలో ఇరుక్కుపోయి, గుండెకు రక్త సరఫరా జరగక హృదయకండరం దెబ్బతింటుంది. ఫలితంగా ఛాతీలో విపరీతమైన నొప్పి పుడుతుంది. దీనినే గుండెపోటు లేదా హార్ట్ ఎటాక్ అంటారు.

'యాంజీనా' అంటే ఏమిటి ?

గుండెకు రక్తాన్ని సరఫరా చేసే కరోనరీ రక్తనాళాలు ఎథిరోస్క్లిరోసిస్ కారణంగా సన్నబడడం వల్ల, గుండె కండరానికి అవసరమైనంత మేరకు రక్తం సరఫరా కాదు. అదియును కాక రక్తనాళాల గోడలు మందమెక్కి పెళుసుగా తయారవ్వడం వల్ల వాటిలో సహజ సంకోచ వ్యాకోచ స్వభావం సన్నగిల్లుతుంది. ఇలాంటి వారిలో ఈ మార్పుల ఫలితంగా నడిచినా, పని చేసినా, రక్తనాళాలు మూసుకుపోయిన పరిమాణాన్ని బట్టి గుండెలో నొప్పి వస్తూ వుంటుంది. దానినే 'యాంజీనా' లేదా 'ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్' అంటారు. ఇది గుండెపోటుకు దారితీసే అవకాశాలు అధికంగా వుంటాయి. సాధారణంగా కరోనరీ రక్తనాళాలు పూర్తిగా మూసుకుపోయినపుడు (బ్లాక్ అయినపుడు) ఇది జరుగుతుంది. వీరికి బైపాస్ సర్జరీ అవసరమవుతుంది.

యాంజినాలో నాలుగు రకాలున్నాయి. క్లాస్-1 యాంజినాలో 10 నుంచి 20 శాతం రక్తనాళాలు మూసుకుపోయి (బ్లాక్) ఉంటాయి. ఎక్కువ దూరం నడిచిన వారిలో నొప్పి వస్తుంది. క్లాస్-2లో 30 నుంచి 50 శాతం బ్లాక్‌లు ఉంటాయి. మీడియం వాకింగ్ చేసినా గుండెనొప్పి వస్తుంది. ఈ రెండు రకాలకు మందుల ద్వారా చికిత్స చేయవచ్చు. ఇక క్లాస్-3 యాంజినాలో 60 నుంచి 70 శాతం బ్లాక్‌లు, క్లాస్-4లో 90 శాతం బ్లాక్‌లు ఉంటాయి. కొద్దిదూరం నడిచినా నొప్పి వస్తుంది. ఈ రెండు రకాలలో స్టంట్, బెలూన్ విత్ స్టంట్, బైపాస్ సర్జరీలు చేయాల్సి వస్తుంది. షుగర్ వున్న వారికి దానిని కంట్రోల్ చేసి ఆపరేషన్ చేయాలి.

ఒకే రక్తనాళంలో ఏర్పడే బ్లాక్‌ను బెలూన్‌తో తొలగించి అక్కడ స్టంట్ అనే పరికరాన్ని అమర్చుతారు. ఆపరేషన్ చేసిన రెండవ రోజు రోగిని డిశ్చార్జ్ చేయవచ్చు. మధుమేహం వున్న రోగులలో రక్తనాళం మరల మూసుకుపోతుంది. వీరికి బైపాస్ సర్జరీ చేయవలసి వస్తుంది. ప్రస్తుతం మన దేశంలో డ్రగ్ ఇల్యూడింగ్ స్టంటే (డి.ఇ.ఎస్) లభిస్తుంది. దీని విలువ లక్ష రూపాయల వరకు ఉంటుంది. ఈ స్టంట్ మన్నికగా పని చేస్తుంది. రక్తనాళం మూసుకుపోయే అవకాశం వుండదు. ఇది ఒక రక్తనాళం మూసుకుపోయిన రోగులకు వాడటం మంచిది. ఎక్కువ రక్తనాళాలు మూసుకుపోతే బైపాస్ సర్జరీయే ఉత్తమం.

బైపాస్ సర్జరీ అంటే..

గుండెకు రక్తాన్ని సరఫరా చేసే కరోనరీ రక్తనాళాలలో రెండు నుంచి మూడు రక్తనాళాలు పూర్తిగా మూసుకుపోయినపుడు బైపాస్ సర్జరీ చేయవలసి వస్తుంది. గుండె లోపల ఆ రక్తనాళాలు రక్తం సరఫరా చేసే ప్రాంతానికి రక్త సరఫరా చేయలేకపోతే ఆ ప్రాంతంలో వేరే రక్తనాళాలను అమర్చడం ద్వారా రక్తం సరఫరాను పునరుద్ధరిస్తారు. దీనినే బైపాస్ సర్జరీ అంటారు.

ఈ సర్జరీకి వాడే రక్తనాళాన్ని రోగి చేతి నుంచి ఛాతీ నుంచి (ఇంటర్నల్ మెమరీ ఆర్టరి-ఐ.ఎం.ఎ) నుంచి కాని, వ్యక్తిలోని తొడభాగం నుంచి తీసుకొంటారు. గతంలో బైపాస్ సర్జరీ అంటే ఉదరంపై పెద్ద కోత వేసి చేసే శస్త్రచికిత్సగా ఉండేది. ప్రస్తుతం 'బటన్ హోల్ సర్జరీ' అనే ఆధునిక సర్జరీ అందుబాటులోకి వచ్చింది. బైపాస్ సర్జరీతో పోలిస్తే దీని వ్యయం తక్కువ. రోగి త్వరగా డిశ్చార్జి కావచ్చు. అలాగే పెద్దనగరాలలో ఆర్టిఫిషియల్ వాల్వ్‌ను అమర్చే ఆధునిక శస్త్రచికిత్సా పద్ధతులు లభిస్తున్నాయి. ఢిల్లీ వంటి ప్రాంతాలలో అత్యాధునిక రోబో సర్జరీ సైతం ఇప్పుడిప్పుడే అందుబాటులోకి వస్తున్నాయి. భవిష్యత్‌లో ఈ శస్త్రచికిత్సలు అందరికీ లభిస్తాయని ఆశించవచ్చు.

హృదయ సంబంధ వ్యాధులకు అత్యాధునిక వైద్య, శస్త్ర చికిత్సా సదుపాయాలు

నేడు కొన్ని నిముషాల వ్యవధిలోనే రోగిని పరీక్షించి, హృదయ సంబంధ వ్యాధుల ఉనికిని గుర్తించే అత్యాధునిక నిర్ధారణ పద్ధతులు అందరికీ అందుబాటులోకి వచ్చాయి.



సాధారణ పరీక్షలైన చెస్ట్ ఎక్స్‌రే, ఇ.సి.జి. (ఎలక్ట్రో కార్డియోగ్రామ్) వంటి పరీక్షలతో పాటు, ఎకో కార్డియోగ్రఫీ మొదలైన పరీక్షల ద్వారా వ్యాధులను నిర్ధారించడం జరుగుతుంది. ఎకో కార్డియోగ్రఫీ ద్వారా గుండెలోని కవాటాల పని తీరును ప్రత్యక్షంగా వీక్షించవచ్చు. అలానే గుండెలోని ఎలాంటి అసాధారణ మార్పులనైనా గుర్తించవచ్చు. ఉదాహరణకు రక్తం గడ్డకట్టడం.

స్టెతస్కోప్ ద్వారా హార్ట్ సౌండ్స్‌లోని అసాధారణ శబ్దాలను (మర్మర్స్) గుర్తించవచ్చు. ఇక ఇ.సి.జి. తీయడం ద్వారా, గుండె వేగాన్ని, గుండెకండె రక్త సరఫరాను, హార్ట్ బ్యాక్‌లను, హార్ట్ ఎటాకలను ఇంతకుముందే ఆ రోగులలో ఎప్పుడైనా గుండెపోటు వచ్చినా.. ఇలా చాలా వివరాలను ప్రాథమికంగా ఇ.సి.జి. ద్వారాతెలుసుకోవచ్చు.

ట్రెడ్‌మిల్ ద్వారా గుండె కండరాల పనితీరును, రక్త సరఫరాను, రోగిని ట్రెడ్‌మిల్‌పై వివిధ స్పీడ్‌లలో శ్రమకు గురిచేసి పరీక్షించవచ్చు. ఇకో కార్డియోగ్రఫీలో కూడా ఈ శబ్దాలను గుర్తించవచ్చు. కరోనరీ అంజియోగ్రఫీ చేయడం ద్వారా హృదయానికి రక్తసరఫరా చేసే రక్తనాళాలు ఎలా వున్నదీ తెలుసుకోవచ్చు. బైపాస్ సర్జరీ చేయడానికి ఈ పరీక్ష బాగా ఉపకరిస్తుంది.

ఇక హృదయ సంబంధ వ్యాధులకు లభ్యమవుతున్న అత్యాధునిక వైద్య సదుపాయాల విషయానికి వస్తే.. సాధారణ రక్తపోటుకు చికిత్స నుంచి గుండె తీసేసి మరో గుండె అమర్చే ఆయా వ్యక్తుల ఆర్థిక స్తోమతను బట్టి ఎన్నో రకాల వైద్యశాస్త్ర చికిత్సా సదుపాయాలు లభ్యమవుతున్నాయి. గుండెపోటు రోగులకు నేడు రెండు థ్రాంబోలైటిక్ ఇంజక్షన్లు లభ్యమవుతున్నాయి. ఇవి కాస్త ఖరీదైనవే (ఒక్కో ఇంజక్షన్ వెల సుమారు మూడు వేల రూపాయల వరకు ఉంటుంది) అయినా ఎంతోమంది హృద్రోగులలో, హృదయ కండరకాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి దోహదపడి రోగులు కోలుకునే అవకాశాలున్నాయి. యూరోకైనేజ్, స్ట్రెప్టోకైనేజ్ అనే ఈ రెండు ఇంజక్షన్‌లలో ఏదో ఒకటి గుండెపోటు వచ్చిన 4-6 గంటల వ్యవధిలో ఇవ్వవలసి ఉంటుంది. ఇంజక్షన్‌లను నిపుణులైన వైద్యుల సమక్షంలో తీసుకోవాలి.

చిన్న పిల్లలలో వచ్చే రుమాటిక్ ఫీవర్‌ను జాగ్రత్తగా గుర్తించి సరైన చికిత్స చేయిస్తే రుమాటిక్ గుండె జబ్బును పూర్తిగా నియంత్రించవచ్చు. అలానే రక్తపోటు విషయంలో కూడా ప్రజలు జాగ్రత్త వహించాలి. ఎట్టి పరిస్థితులలోను అశ్రద్ధ చేయకూడదు. రక్తపోటును అదుపులో వుంచుకోవడానికి నేడు అనేక మందులు లభ్యమవుతున్నాయి. రక్తపోటును నియంత్రించలేకపోతే గుండె పెద్దది అవుతుంది. సరిగా పని చేయదు. గుండెనొప్పి కూడా రావచ్చు. కంటిచూపు, మూత్రపిండాలు దెబ్బతింటాయి. ఒక్కొక్కప్పుడు మెదడులోని రక్తనాళాలు, హైబ్లడ్ దయాబెటిక్ కార్డియోమయోపతి అంటారు. స్త్రీలలో కంటే పురుషులలో గుండె జబ్బులు ఎక్కువగా వస్తున్నాయి. గుండెపోటు ఎక్కువగా కలల్లోను, వయలెన్స్‌తో కూడిన దృశ్యాలను చూపినప్పుడు. ఎక్కువగా వస్తున్నట్లు ఆధారాలు దొరుకుతున్నాయి. ఆహారంలో కొవ్వు శాతాన్ని తగ్గించి తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గిపోతాయి.

ఎలాంటి గుండె జబ్బులకైనా ఆహార నియమాలు పాటించడం, వైద్యుని పర్యవేక్షణలో వుండడం ఎంతైనా శ్రేయస్కరం. సాధారణంగా హృదయ రోగులు ఉప్పును తగ్గించవలసి ఉంటుంది. ఆహారంలో కొవ్వు పదార్థాలు ఎక్కువగా వుండే నెయ్యి, వెన్న, డాల్డా వంటివి తగ్గించేసి ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. వంటనూనెగా సన్‌ఫ్లవర్ లేదా కుసుమ నూనె వాడితే మంచిది. దీనికి మానసిక ప్రశాంతతను అలవరచుకోవాలి. తగిన విశ్రాంతి తీసుకుంటూ ఉండాలి. వయస్సుకు మించిన బరువుంటే తగ్గడానికి ప్రయత్నించాలి. కాఫీ, టీ అలవాటు వుంటే తగ్గించడం లేదా మానేయడం మంచిది. ధూమపానం, మద్యపానాలకు దూరంగా వుండాలి. డాక్టర్ పర్యవేక్షణలో వ్యాయామం చేయవచ్చు. ఎల్లవేళలా నిశ్చలమైన, క్రమబద్ధమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి. అప్పుడే మీ గుండె క్రమబద్ధంగా చలిస్తుంది. లయబద్ధమైన ఆరోగ్యాన్నిస్తుంది. ●

అమెరికన్ల స్వాతంత్ర్య పిపాస

అమెరికా రాజ్యాంగ నిర్మాతల ఫెడరలిస్టు పత్రాలు-1
అనువాదం : ఎ.గాంధీ,
వెల : రు.75/-, **పేజీలు** : 149,
ప్రతులకు:పీకాక్ క్లాసిక్స్, హైదరాబాద్.

అమెరికన్ స్వతంత్ర ప్రకటన జరిగిన 1776 నుండి రాజ్యాంగాన్ని అమలు చేసుకున్న 1789 వరకు వలస పాలన స్థానంలో నూతన ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించడంలో కొత్త రిపబ్లిక్ రాజ్యాంగాన్ని అనువర్తింప చేయడంలో ఈ 'ఫెడరలిస్టు పత్రాలు' కీలకపాత్ర వహించాయి.

కొత్తగా 13 రాష్ట్రాలతో ఏర్పడిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఒక దేశంగా కలిసి వుండాలా? లేక మూడు నాలుగు కాన్ఫెడరేషన్‌లుగా ఏర్పడాలా? లేక ప్రతిరాష్ట్రమూ స్వతంత్ర దేశంగా అవతరించాలా అన్నది ప్రధాన సమస్యగా మారింది. తమ తమ రాష్ట్రాలు స్వతంత్రంగా ఉండాలనీ, కేవలం కొన్ని ఉమ్మడి లక్ష్యాల కోసం మాత్రమే సమాఖ్య అవసరమని కొందరు భావించగా, ఓ అవిభక్త ఫెడరేషన్‌గా అమెరికా సంయుక్త రాష్ట్రాలు అవతరించాలని, అందుకు బలమైన ఫెడరల్ ప్రభుత్వం, స్వతంత్ర ప్రతిపత్తి గల రాష్ట్రాలు - రెండూ అవసరమని కొందరు వాదించారు. ఆ రెండో వర్గానికి చెందిన వారే ఫెడరలిస్టులు. హామిల్టన్, మాడిసన్, జే అనే ముగ్గురు యువ మేధావులు అమెరికాలో ఫెడరల్ రిపబ్లిక్ ఏర్పాటుకు గాను తమ రచనలతో ప్రజలను చైతన్యపరిచారు.

అమెరికా అనేక దేశాలుగా విడిపోరాదని సంయుక్త రాష్ట్రాలుగానే ఉంటూ ఫెడరల్ రాజ్యాంగానికి అనుగుణంగా పని చేయాలని, ఏ రాష్ట్ర స్వయం ప్రతిపత్తి ఆ రాష్ట్రం కాపాడుకోవచ్చని వారు తమ రచనల్లో పేర్కొన్నారు. స్వేచ్ఛా ప్రియమైన అమెరికన్లంతా ఐక్యంగా ఉండాలని ఉద్బోధించారు. అమెరికా అనేక దేశాలుగా విడిపోతే ఎదురయ్యే నష్టాల గురించి హామిల్టన్, మాడిసన్, జేలు రాసిన వ్యాసాలలో ఎంతో ఆవేదన దాగి వుంది. ఏకైక రాజ్యాంగం రూపొందాలన్న తపనా ఉంది. బ్రిటన్‌ను స్ఫూర్తిగా తీసుకొని అమెరికా ముందుకు సాగాలని, లేకపోతే బలమైన దేశాలు అమెరికా మీద దాడి చేస్తాయని, 'విభజించి పాలించు' లాంటి సూత్రాలను అమలు చేసి బలహీన పరుస్తాయని హెచ్చరించారు. వారి కలల ఫలితమే నేడు 50 రాష్ట్రాలతో అగ్రగామిగా నిలిచిన అమెరికా. ఈ ఫెడరల్ స్ఫూర్తియే మనలాంటి వర్ధమాన దేశాలనెన్నింటికో ప్రేరణగా నిలిచింది. మతం పేరిట, జాతి పేరిట, ప్రాంతీయ వాదాల పేరిట విచ్ఛిన్నకర రాజకీయాలను ప్రోత్సహిస్తున్న వారికి ఈ ఫెడరలిస్టు పత్రాలు గుణపాఠంగా నిలుస్తాయి. ప్రజాస్వామ్య భావనలను, దేశ ఐక్యతను - అభివృద్ధిని కాంక్షించే ప్రతి పౌరుడు చదవాల్సిన గ్రంథం. మంచి అనువాదానికి ఉదాహరణగా నిలుస్తుంది ఈ పుస్తకం.

- కె.పి.అశోక్ కుమార్

పుస్తకాలం

ఆధునిక కథా సరిత్సాగరం
కరీంనగర్ జిల్లా కథలు
రెండవ సంపుటి
సంపాదకులు : బి.ఎస్.రాములు, వనమాల చంద్రశేఖర్;
వెల : రు.75/-;
ప్రతులకు:విశాల సాహిత్య అకాడమి, 2-2-186/53/5, రామకృష్ణనగర్, బాగ్అంబర్‌పేట్, హైదరాబాద్.

సమగ్ర సామాజిక కథ
తాత్విక భూమిక
50 ఏళ్ళ తెలుగు కథ తీరు తెన్నులు
రచన : బి.ఎస్.రాములు,
వెల : రు.250/-;
ప్రతులకు:విశాల సాహిత్య అకాడమి, 2-2-186/53/5, రామకృష్ణనగర్, బాగ్అంబర్‌పేట్, హైదరాబాద్.; 6-2-157, మిషన్ కాంపౌండ్, జగిత్యాల, కరీంనగర్ జిల్లా





బహుజన తత్వం
రచన : బి.ఎస్.రాములు,
వెల : రు.250/-;
ప్రతులకు:విశాల సాహిత్య అకాడమి, 2-2-186/53/5, రామకృష్ణనగర్, బాగ్అంబర్‌పేట్, హైదరాబాద్.; 6-2-157, మిషన్ కాంపౌండ్, జగిత్యాల, కరీంనగర్ జిల్లా

భగవతీ గీత
రచన : చలసాని వెంకటసుబ్బారావు; **వెల** : రు.50/-; **ప్రతులకు**: నవభావన ప్రచురణలు, ఇ.నెం. ఎం.ఐ.జి.-7, ఎ.పి. హెచ్.బి.కాలనీ, మేడ్చల్, విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు, ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు

ధమ్మపథం
రచన : జి.ఆర్.కుర్మే **వెల** : రు.20/-; **ప్రతులకు**: విశాలాంధ్ర బుక్ హౌస్, అబిడ్స్, ప్రజాశక్తి బుక్‌హౌస్ హైదరాబాద్, దిశ పుస్తక కేంద్రం, హైదరాబాద్, వైటీ బుక్‌హౌస్, ఆదిలాబాద్

✻ రాకెట్ల వీరన్న

టూరిస్ట్‌గైడ్

శ్రీశైల మల్లిఖార్జునుడు ఒకవైపు
వెలుగులు నింపే విద్యుత్ ప్రాజెక్ట్ ఒకవైపు



రాష్ట్ర తొలి రాజధానిగా, రాయలసీమ ముఖ ద్వారంగా పిలువబడే కర్నూలు మొదటి పేరు 'కందనవోలు' ఈ కందనవోలు కాలక్రమేణా 'కర్నూలు'గా మారిపోయింది. రాష్ట్రంలోనే ఏ జిల్లాలో కూడా లేనన్ని శైవక్షేత్రాలు ఇక్కడ ఉన్నాయి. ప్రతి క్షేత్రానికీ ఎంతో పురాతన చరిత్ర ఉంది. కర్నూల్ జిల్లా అనగానే మొదటగా గుర్తుకు వచ్చేవి శ్రీశైలం, మహానంది క్షేత్రాలు.. ఈ జిల్లా లెక్కలేనన్ని పుణ్యక్షేత్రాలకే గాకుండా అనేక అందమైన పర్యాటక కేంద్రాలకు కూడా ప్రసిద్ధి చెందింది. కొంతకాలం క్రితమే కొనుగొన్న బెలూం గుహలు కూడా ఈ జిల్లాలోనే ఉన్నాయి.

శ్రీశైలం :- ఆరువేలా ఆరువందల అరవై హెక్టార్ల విస్తీర్ణం గల అభయారణ్యంలో కొండలను వొరుసుకుంటూ ప్రవహించే "కృష్ణానది" ఆ నదీ తీరాన అందమైన ప్రకృతిలో శిఖరాల మీద వెలసిన శ్రీశైలక్షేత్రం చూడ చక్కనిది. ఇది ఆధ్యాత్మిక క్షేత్రమే కాక, ఆహ్లాదాన్నిచ్చే అపురూప పర్యాటక ప్రదేశం కూడా. వేలాది ఎకరాల విస్తీర్ణం కలిగి నాలుగు జిల్లాల నడుమ (కర్నూలు, ప్రకాశం, నల్గొండ, మహబూబ్‌నగర్) ఉన్న శ్రీశైలం అభయారణ్యంలో ఉన్న ఎన్నో లేళ్లు, చిరుతలు, పులులు, చిలకలు, జింకలు, నెమళ్లు ఇంకా ఎన్నో పశుపక్ష్యాది వన్యప్రాణులు పర్యాటకులకు ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. ఈ అడవి వన్యప్రాణులకే కాక ఎంతో విలువైన అటవీ సంపదకు నిలయం. వెదురు, టేకు, మత్తి తదితర కలప ఇక్కడ లభిస్తుంది. పక్షుల కిలకిలరావాలతో వన్యప్రాణుల పరుగులతో పరవశుల్ని చేసే ఈ శ్రీశైలం రాష్ట్ర, రాష్ట్రేతర పర్యాటకుల్నే కాక చిత్ర పరిశ్రమను ఆకర్షిస్తోంది. శ్రీశైలం కర్నూలుకు 180 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ప్రకాశం జిల్లా మార్కాపురం సమీప రైల్వేస్టేషన్. ఇక శ్రీశైల క్షేత్రం విషయానికి వస్తే భారతదేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన మల్లికార్జున జ్యోతిర్లింగం, అష్టాదశశక్తి పీఠాల్లో ఒకటైన భ్రమరాంబికాదేవి శక్తి పీఠం ఇక్కడ ఉన్నాయి. ఈ దేవాలయాన్ని 14వ శతాబ్దంలో నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. క్రీ.పూ. మూడవ శతాబ్ది నుండి ఈ క్షేత్రం ఉనికిని చరిత్రకారులు బహిర్గతం చేస్తున్నారు. గుప్తవిక్రమార్కుల కాలంలో ఈ క్షేత్రం విశేష వైభవాలను అందుకుంది. వీరి తర్వాత పల్లవ, విష్ణుకుండిన, కదంబ, తూర్పుచోళ, రాష్ట్రకూట, కళ్యాణచాళుక్య, దక్షిణచోళ, కాకతీయ, రెడ్డిరాజులు, విజయనగర రాజుల కాలాల్లో విశిష్టంగా విరాజిల్లింది.

శ్రీశైలం డ్యామ్ :- ఇక్కడ కనువిందు చేసే మరో ప్రదేశం శ్రీశైలం డ్యామ్ మరియు విద్యుత్ ఉత్పాదక కేంద్రం ఇక్కడ చూడదగినవి. పాలధార, పంచధార, శిఖరేశ్వరం, టైగర్‌ఫారెస్ట్, హటకేశ్వరం, సాక్షిగణపతి మొదలుగునవి.

మహానంది :- ఎత్తయిన కొండలు, దట్టమైన అడవులు, మనసును దోచే పచ్చని అరటి తోటలు, సేద తీర్చే నీటి గుండాలు, మనోల్లాసాన్నిచ్చే వాతావరణం ఇవన్నీ మహానందికే సొంతం. క్షేత్రంలోని కోయిల కంఠస్వరాలు, తూనీగల జుమ్మంది నాదాలు, పక్షుల కిలకిలరావాలు, నిరంతరం ప్రవహించేనీటి బుగ్గలు పర్యాటకులకు ఎంతో ఆహ్లాదాన్ని, ఆనందాన్ని ఇస్తాయి. కర్నూలు జిల్లా కేంద్రానికి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న శైవక్షేత్రం, శ్రీశైలం తర్వాత రెండో శైవక్షేత్రంగా ప్రసిద్ధిగాంచింది. శ్రీశైలం తర్వాత అత్యధిక భక్తులు, పర్యాటకులు ఇక్కడికి వస్తారు. కార్తీక, శ్రావణ, మాఘ మాసాలలో వేలాదిమంది కర్నాటక, ఆంధ్రా, తమిళనాడు, మహారాష్ట్ర, ఒరిస్సాల నుండి ఇక్కడికి వస్తారు. ఇక్కడ వెలసిన లింగం 'స్వయంభులింగం' క్రీ.పూ. 323లో ఉత్తంగ భోజుని కుమారుడు నందన చక్రవర్తి ఈ దేవాలయాన్ని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. ఈ క్షేత్రాన్ని శైవులు మాత్రమే కాక ఆది వైష్ణవులు కూడా దర్శిస్తారు. ఈ ఆలయం లోపల, వెలుపల ఉన్న నీటిగుండాలు ప్రత్యేక ఆకర్షణ. ఇక్కడికి వచ్చిన ప్రతివ్యక్తీ దాదాపు ఈ గుండంలో స్నానం చేయనిదే తిరిగివెళ్లడు. గుండుసూది నీటిలో వేసినా కనిపించేంత తేటగా నీళ్లుంటాయి. కర్నూలు జిల్లా కేంద్రానికి 80 కిలోమీటర్ల దూరంలోను, నంద్యాల పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలోను ఈ క్షేత్రం ఉంటుంది. నంద్యాల సమీప రైల్వేస్టేషన్, నంద్యాల పట్టణం నుండి నిత్యం బస్సు సౌకర్యం ఉంది.



మహానంది

మద్దిలేటి క్షేత్రం :- కర్నూలు జిల్లా బేతంచెర్ల మండలం ఆర్‌ఎస్ రంగాపురానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ప్రతి శనివారం రాష్ట్ర, రాష్ట్రేతరాల నుండి వేలాదిమంది ఇక్కడకు వస్తారు. ఇది చాలా ఆహ్లాదకరమైన ప్రదేశం, దాదాపు దేవాలయాలు కొండలపై ఉంటే ఇక్కడ ప్రత్యేకంగా కొండకింద భూగర్భంలో ఉంటుంది. ఇక్కడికి సమీప రైల్వేస్టేషన్లు డోన్, బేతంచెర్ల.

యాగంటి :- ఎర్రమల సానువుల మధ్య ఉన్న ఈ క్షేత్రం రమణీయం, జలజలపారే నీటిగుండాలతో కొండలమధ్య ఉన్న ఈ ప్రదేశం అపురూపం. ప్రతి ఒక్కరూ చూడదగిన ప్రదేశం. ఇక్కడ వెలసిన ఉమామహేశ్వరుడు స్వయంభువు. వీర బ్రహ్మేంద్రుడు ఇక్కడ గుహల్లో కాలజ్ఞానం రాశాడని చరిత్ర చెబుతోంది. ●

✻ కొండబాబు



"రాజ్యాంగం ప్రకారం మన రాష్ట్రంలో తెలుగుభాషలోనే ప్రభుత్వ కార్యకలాపాలు జరగాల్సి ఉంది. దురదృష్టవశాత్తు అలా జరగటంలేదు. తద్వారా ప్రభుత్వం ఇచ్చే లబ్ధి, నోటీసులాంటివి సైతం సామాన్యులకు అర్థం కావడంలేదు. ఆ మేరకు వారిలో వెనుకబాటు తనం కొనసాగుతోంది.. ఈ పరిస్థితిని మార్చాలి.. అందుకు తొలి ప్రయత్నం చేస్తున్నాం" అన్నారు అధికార భాషా సంఘం అధ్యక్షుడు పరుచూరు గోపాలకృష్ణ. మాతృ భాష అమలు ఒక అవసరం. అయితే ఆ అవసరాన్ని సెంటిమెంటుగా ప్రచారం చేస్తున్నాం.. తక్షణ ఫలితాల కోసం అన్నారాయన. రెండున్నర దశాబ్దాల పాటు తెలుగు చలనచిత్ర సీమలో రచయితలుగా వెలుగొందిన 'పరుచూరి బ్రదర్స్'లో గోపాలకృష్ణ ఒకరన్న విషయం జగద్విదితమే. తెలుగు భాషా సంస్కృతుల్లో ఆయనకు గల పట్టును, సాధికారతను గుర్తించి ప్రభుత్వం గత ఏడాది ఆయనకు అధికార భాషా సంఘం బాధ్యతలను అప్పగించింది. అప్పటినుండి ఆయన తెలుగునాట మాతృభాష అమలుకై ఇబ్బడిముబ్బడిగా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రజల్లో ముఖ్యంగా.. విద్యార్థుల్లో మాతృభాష పట్ల అవగాహనను, ఆసక్తిని పెంపొందించడానికి ఇటీవల చేపట్టిన 'తెలుగు వైభవం' కార్యక్రమ నిర్వహణకు ఖమ్మం వచ్చిన సందర్భంగా 'ప్రజాశక్తి' ప్రత్యేక ప్రతినిధి కొండబాబుతో ఆయన కొద్దిసేపు మాట్లాడారు. ఆయన పంచుకున్న అభిప్రాయాలిలా ఉన్నాయి.

తెలుగు మృతభాష కాకూడదు

పరుచూరు గోపాలకృష్ణ

✹ అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా మీరు బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్రంలో తెలుగుబాష అమలుపై ఉన్న పరిస్థితి ఏమిటి?

ప్రజల్లో తెలుగు మాట్లాడాల్సిన అవసరంపై అవగాహన లేదు. అధికార కార్యకలాపాలన్నీ ఆంగ్లంలోనే జరుగుతున్నాయి. ప్రజలకు ఏమి అర్థమవుతున్నదో తెలియని పరిస్థితి. ఇక పాఠశాలల పరిస్థితి సరేసరి. ఇంగ్లీషు మీడియం.. తెలుగు సబ్జెక్టుగా కూడా లేకపోవడం. సదస్సులు, సభల్లో తెలుగును విస్మరించడం ఇదీ పరిస్థితి. అధికార భాషా సంఘం చేస్తూ వస్తున్న కృషి మేరకు తెలుగు వాడుతున్న సందర్భాల్లో కూడా అది నామమాత్రంగానే కనబడుతున్నది.

✹ ఇందుకు కారణమేమిటని అనుకొంటున్నారు? ఏమి కృషిచేస్తున్నారు?

అధికార భాషా సంఘం కృషి చేస్తున్నా దానికి అధికారాలు లేకపోవడం వల్ల అమలు చేయాల్సిన వాళ్ళు చేయటంలేదని గుర్తించాను. అమలు చేయాలనుకున్న వాళ్లకు తగిన ఏర్పాట్లు లేవని కూడా తెలుసుకున్నాను. దీంతో నేరుగా ముఖ్యమంత్రిగారిని కలిశాను. ఏ భాషయినా 30 శాతం మంది వాడని పరిస్థితి వస్తే అది మృతభాషగా మారుతున్న ప్రమాదాన్ని ఆయనకు వివరించాను. ఇప్పటికి 21శాతం మంది విద్యార్థుల్లో తెలుగు బోధించని విషయాన్ని తెలియజెప్పాను. ఆయన సానుకూలంగా స్పందించారు. ఇక నా సహచర సభ్యులతో సంప్రదించి కార్యక్రమాలు మొదలెట్టాను.

✹ మీరు చేపట్టిన కార్యక్రమాలేమిటి? ఫలితాలేమిటి?

తెలుగు భాషలోనే సమాచారాన్ని పొందాలనేది మీ హక్కని ప్రజలకు తెలియజేసే ప్రయత్నం మొదలుపెట్టాం. ఇది ఇంకా పెరగాల్సి వుంది. ఇంటిపన్నో, విద్యుత్ బిల్లో చెల్లించాలని నోటీసు ఆంగ్లంలో వస్తే అది అర్థంకాక నష్టపోయేది సామాన్యుడే. అందుకే తెలుగులోనే ఏ సమాచారమైనా, నోటీసైనా డిమాండ్ చేసే హక్కు ప్రజలకు వుందని వారు గుర్తించాలి. ఇక ప్రభుత్వం ద్వారా చేసిన కృషి వున్నది. 1 నుండి 10వ తరగతి వరకు తెలుగుభాషను ఏ రీత్యానయినా తప్పనిసరిగా నేర్పే ఆదేశాలను ప్రభుత్వం ద్వారా చేయించాను. ఈ స్వభాను నామ సంవత్సరాన్ని అధికార భాషా సంవత్సరంగా ప్రభుత్వంచేత ప్రకటింపజేశాను. ఆ మేరకు 'తెలుగువారందరం తెలుగేమాట్లాడదాం' అంటూ ప్రజల్లో ఆకర్షణ వున్న సినీ మీడియా ప్రముఖుల ద్వారా

ఇబ్బడిముబ్బడిగా(టీవీల ద్వారా) ప్రచారం చేశాం. అధికారులందరికీ తెలుగుభాషలో కార్యకలాపాలు నిర్వహించాలన్న స్పృహను పెంపొందించే ప్రయత్నం ప్రారంభించాం వారిని ప్రోత్సహించడం కోసం ప్రోత్సాహకాలు ప్రకటించాం. తొలిగా కృష్ణా జిల్లా నుండి రెండు శాఖలు ఈ ప్రోత్సాహకాలకు అర్హత సాధించాయి. నూరుశాతం, డెబ్భైఐదుశాతం, యాభైశాతం అమలును క్యాటగిరీల వారీగా విభజిస్తున్నాం.

✷ ఇంకా మీరు చేపట్టబోతున్న కార్యక్రమాలేమిటి?

తెలుగుభాషపై ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించబోతున్నాం. ఇది మాతృభాషా దినోత్సవం అయిన ఫిబ్రవరి 21వ తారీఖున ప్రారంభం కానున్నది. పదాలు, శతకాలు, సూక్తులు, పెద్ద బాలశిక్ష లాంటివి కూడ ఇందులో పొందుపరుస్తాం. అధికార కార్యకలాపాలు అన్నింటికీ సంబంధించి 32 శాఖల నమూనా లేఖలను ఇందులో పొందుపరుస్తాం. ఆయా శాఖలకు సంబంధించిన ఆంగ్ల పదాలకు సమానార్థకాలైన తెలుగు పదాలను నిక్షిప్తం చేయబోతున్నాం. తద్వారా తెలుగును అమలు చేయాలనుకున్న అధికారులకు తగిన పద సంపత్తిని నమూనాలను అందజేసినట్లు అవుతుంది.

✷ అంటే పదకోశం ఏమైనా తయారుచేస్తున్నారా?

అవును. 21వ శతాబ్ది పదకోశం పేరుతో ఇప్పటి అవసరాలకు తగిన పదాలతో కూడిన పదకోశం అవసరమని ముఖ్యమంత్రికి లేఖ రాశాం. దానికి ఆయన సానుకూలంగా స్పందించారు. దానికి ఒక కార్యనిర్వాహక సంఘాన్ని ఏర్పాటుచేయాల్సి వుంది.

✷ శాసనసభలో, అధికారిక సదస్సుల్లో ఆంగ్ల ప్రసంగాలు, దుకాణాల బోర్డులకు సంబంధించి..?

మీరు చెప్పింది నిజమే. శాసన సభలో ఆంగ్ల ప్రసంగాలు జరుగుతున్నాయి. స్పీకర్‌కు దీనిపై లేఖ రాస్తాము. అధికారిక సదస్సులేకాదు. టెలీకాన్ఫరెన్సులు, వీడియో కాన్ఫరెన్సుల్లో కూడా ఆంగ్లం మాట్లాడుతుండడాన్ని నేను గమనించాను. ఆ విషయమై ముఖ్యమంత్రి గారిని కలిసి మాట్లాడాను. ఆయన వెంటనే స్పందించి ఒక వీడియో కాన్ఫరెన్సులో ఇంగ్లీషు మాట్లాడుతున్న ఒక కలెక్టరుగారిని వారించారు. బహుశా దీనిని చాలామంది చూసే ఉంటారు.

✷ బస్సులపై గతంలో వేయించిన తెలుగు అంకెలు ఎవరికి అర్థం అవుతున్నాయి?

అది వేయించిన సంకల్పం నెరవేరక పోయి వుండవచ్చు. అయితే ఇప్పుడు మీరు అడిడిగినట్లుగానే అనేక మందిలో అది చర్చ అయింది. ఆ మేరకు అది సఫలీకృతమైనట్లే. ఇక అర్థం కావటం గురించి అంటారా! తెలుగు వాళ్ళంగా పుట్టినందుకు మన భాషకు సంబంధించి మనకు తెలియనిది అంటూ వుండకూడదు. కేవలం తొమ్మిదే అంకెలు. రెండే నిమిషాలలో మన అంకెలు మనకు రావా? మన అంకెలంటూ తెలిస్తే ప్రాచీన గ్రంథాల్లోగానీ మరెక్కడయినా గాని కనిపిస్తే వెంటనే చదువుకోగలుగుతాం.

✷ ప్రచారానికి సంబంధించి ఏమి చేయబోతున్నారు?

ప్రజల్లో తమ భాషపట్ల ఆసక్తిని, అనురక్తిని కలిగించడానికి చాలా చేయాలనే ఆలోచన వుంది. అందులో భాగంగానే తెలుగు వైభవం పేరుతో తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థుల కోసం తెలుగు మాట్లాడే అన్ని ప్రాంతాల్లో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇది పలు అంశాలుగా ఉంటుంది. అందులో తెలుగే మాట్లాడండి, ఇంగ్లీషు పదాలకు సమానార్థకమైన తెలుగు పదాలు(క్విజ్) వంటి కార్యక్రమాలు వుంటాయి. ఇప్పటికి ముంబాయి, విజయవాడ లాంటి ప్రాంతాల్లో ఇవి ఏర్పాటు చేయగా అపూర్వమైన స్పందన వచ్చింది. భాషా సంస్కృతు లకు సంబంధించి ఒక ధారావాహికను రూపొందించి ప్రచారం చేయాలనుకుంటున్నాం.

అసలు భాష అమలుకు సంబంధించి ఒక మంత్రిత్వ శాఖ అవసరం, అప్పుడే చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుంది. అమలు అధికారయుత మవుతుంది.

✷ మాతృభాష అవసరమా? సెంటిమెంటా?

అవసరమే. అయితే అవసరాన్ని సెంటిమెంటుగా ప్రచారం చేస్తున్నాం తక్షణ ఫలితాల కోసం. ●

అమృత నాట్యం అమోఘం

ఆమె సిరిమువ్వల నవ్వడికి మనసు పులకిస్తుంది. ఆమె నాట్యం ఆహూతులను తన్మయ పరుస్తోంది. కళాభిమానుల, రసజ్ఞుల ప్రశంసలందుకున్న ఆ నాట్య కుసుమం పేరు 'అమృత పి. నాయర్'. అనంతపురం పట్టణానికి చెందిన శ్రీజ, బాలసుబ్రమణ్యం ల గారాల కూతురు. ఈమె చిన్నతనంలోనే కూచిపూడి నృత్యంలో ఎన్నో జాతీయ అవార్డులను పొందింది.

1995 మే 10వ తేదీన జన్మించిన అమృతకు నృత్యం, సంగీతమంటే ప్రాణం. పట్టణంలోని ఎల్.ఆర్.జి పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతోంది. 2001 డిశంబరులో కేరళలోని గురువాయూర్‌లో 'శ్రీకృష్ణ ఆలయంలో ఆమె ఆరంగేట్రం చేసింది. ఆ నాటి నుండి నృత్యంలో ఇంతింతై వటుడింతై అన్నట్లు వృద్ధి చెందుతోంది. అనంతపురం పట్టణంలోని శ్రీవినాయక నృత్య కళానికేతన్‌లో మాస్టర్ పి. విజయకుమార్ వద్ద శిక్షణ పొందుతోంది. అదే ఏడాది నవంబర్‌లో గుంతకల్ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించిన నృత్య పోటీల్లో పాల్గొంది. తన ఆరవ యేటనే నృత్య పోటీల్లో పాల్గొంది. ఏ మాత్రం తొట్రుపాటు లేకుండా తృతీయ బహుమతిని గెల్చుకుంది. శాస్త్రీయ నృత్యంలో తనకు తానే సాటి అనిపించుకొంది.

'వినాయక కౌతమ్', 'కృష్ణశబ్దం', 'తరంగం', 'ప్రహ్లాదశబ్దం' తదితర నృత్యాంశాలను అలవోకగా నేర్చుకుంది. కూచిపూడి, భరతనాట్యం ఆమెకు పంచప్రాణాలు. ఈ సంవత్సరం అక్టోబర్‌లో జరిగిన సంగీత నృత్య పోటీల్లో అద్భుతమైన కళాప్రదర్శన చేసింది. దీన్ని తిలకించిన రాష్ట్ర సాంస్కృతిక సలహామండలి ఛైర్మన్ డాక్టర్. సి. నారాయణరెడ్డి మంత్రముగ్ధులై 'నట కిశోరం' అని ప్రశంసించి ఘనంగా సత్కరించారు. ఛత్తీస్‌ఘడ్‌లోని భిలాయ్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమబహుమతితో పాటు 'నాట్యమయూరి' అవార్డును అందుకొంది. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం టూరిజం సంస్థ, ఆలిండియా ఆర్టిస్ట్ అసోసియేషన్ 2003 జూన్‌లో 'సిమ్లా' లో నిర్వహించిన జాతీయ స్థాయి నృత్య పోటీల్లో అమృతనాయర్‌కు బెస్ట్‌డ్యాన్సర్ అవార్డు లభించింది. అక్కడ భరతనాట్యంలో ప్రథమబహుమతి, కూచిపూడిలో ద్వితీయబహుమతిని గెల్చుకుంది. 2003 మేలో చిలకలూరిపేటలో జరిగిన జాతీయస్థాయి నృత్య పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరచి అందరికంటే ముందంజలో నిలిచింది. హైదరాబాదులోని వై.ఎం.సి.ఎ నవ్యనాటక సమితి నిర్వహించిన పోటీల్లో కూచిపూడి నృత్యంలో ద్వితీయస్థానం సంపాదించింది. గుంతకల్ అరవింద ఆర్ట్స్ వారు ఏర్పాటు చేసిన పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించింది. సెప్టెంబర్‌లో 'కటక్' లో ఉత్కళ్ యువ సాంస్కృతిక సంఘ్ ఏర్పాటు చేసిన పోటీల్లో పాల్గొని కూచిపూడిలో తృతీయ స్థానం సంపాదించింది. ఇలా ఎన్నో ప్రదర్శనలిచ్చి బహుమతులు, అవార్డుల పంట పండిస్తున్న అమృత పి.నాయర్ తన ప్రతిభను ప్రపంచ వ్యాప్తంగా చాటాలని ఆశిద్దాం.

- రాకెట్ల వీరన్న

ADVOCATE

న్యాయసలహాలు

అయినవాళ్ళే వేధిస్తున్నారు

మేము, మా చిన్నాన్న పక్కపక్క గదిలోనే నివసిస్తాం కాని మాట్లాడుకోము. నేను డిగ్రీ పూర్తి చేసి కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు చదువుతున్నాను. రాత్రిళ్ళు 11 గంటలయ్యేంతవరకూ చాలా గట్టిగా మాట్లాడుతూ వుంటారు. నాకు చాలా ఇబ్బందిగా వుంటుంది. పైగా మమ్మల్ని ఒక్కొక్కసారి వంకలతో తిడుతుంది కూడా మేము తలుచుకుంటే వాళ్ళన్ని కొట్టగలం. కాని ఆ గొడవ చేసేది మహిళ కావడం చేత ఏం చేయలేకపోతున్నాం. మహిళల్ని కొట్టకూడదు గదా.

మాకు డిస్టబెన్స్ చేయాలనే ఆమె అలా ప్రవర్తిస్తుంది. న్యూసెన్స్ కేస్ దానికి సరైన మార్గమా? అసలు ప్రాసెస్ ఏమిటి ? దయ వుంచి మాకు చెప్పగలరు.

– దుర్గారావు, పి.గన్నవరం, తూ.గో.జిల్లా

దుర్గారావు గారు ముందుగా మీకు మహిళల పట్ల వున్న గౌరవానికి అభినందనలు. చదువుతో పాటు సంస్కారం కూడా ఉండాలి. అప్పుడే అది సఫలీకృతమవుతుంది. మీరు కొట్టగలిగి ఉండి, మహిళ అని ఆలోచించి సహనం పాటిస్తున్నారు. ఆ సహనాన్ని ఎప్పటికీ కోల్పోవద్దు. మీరు కొట్టకపోవడం అనేది సంస్కారమే కాకుండా, కొట్టి మీరు తప్పు చేయవద్దు. ముందు మీ గ్రామ పెద్దలతో మీ ఇరువురి సంబంధీకులతో చెప్పించి చూడండి, అలా కూడా వినని పక్షంలో మీరు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వండి. వారు పిలిచి మందలించడమో లేదా కేసు పెట్టడమో జరుగుతుంది.

బ్యాంక్‌వారు తిప్పకుంటున్నారు

మా నాన్న గారు మా ఊళ్ళో వున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తులమున్నర బంగారపు తాడు పద్దు పెట్టారు. నామినీ లేకుండా, రు.3,900కి, కొద్ది రోజుల తరువాత మా నాన్నగారు చనిపోయారు. ఆ విషయం తెలిసిన బ్యాంకు మేనేజర్ కబురు పెట్టి వడ్డీతో సహా మొత్తం కట్టమన్నారు. రు.4,000లకు పైగా కట్టాము. కాని ఇవ్వలేదు. ఐదు నెల తరువాత మేనేజర్‌ని కలిశాము. డెత్ సర్టిఫికెట్స్, లీగల్ సర్టిఫికెట్స్ తెమ్మన్నారు. ఇచ్చాము. అయినా ఇవ్వలేదు. మరల నెల రోజుల తరువాత అఫడవిట్ ఫారం నోటరీ చేయించి తెమ్మన్నారు. ఇవి కూడా ఇచ్చాము. తరువాత గోల్డ్ సెటిల్‌మెంట్ లోన్ ఫారం తెమ్మన్నారు. ఇచ్చాము. మరల ఇద్దరు బ్యాంకు అకౌంట్స్ వున్న సభ్యుల నుండి సంతకం చేసి వేరువేరుగా దరఖాస్తులు ఇమ్మన్నారు. ఇచ్చాము. మేనేజర్ అడిగనవన్నీ ఇచ్చాము. తీరా అడిగితే కొద్దిరోజులు పోతే ఇస్తామంటున్నారు. ఎన్ని రోజులైనా పట్టవచ్చంటున్నారు. గట్టిగా అడిగితే మీ పని పూర్తి చేశారు. ఇక నా పని ఉంది. టైమ్ పడుతుందని అంటున్నారు. కనుక మాకు న్యాయం జరిగేటట్లు న్యాయం చెప్పగలరు.

– ఉప్పు శంకరమ్మ (పార్వతి), వంగర, శ్రీకాకుళం జిల్లా

మీ ప్రశ్నను బట్టి ప్రాసెస్ అంతా సవ్యంగానే జరిగింది. వారు చెప్పిన ఫార్మాలిటీస్ అన్నీ పూర్తయితే తప్పకుండా ఇవ్వాల్సిందే. ప్రభుత్వ ఆఫీసులంత నిదానంగా బ్యాంకు వాళ్ళు ప్రవర్తించరు. వాళ్ళకి 'కస్టమర్ కేర్'పట్ల కూడా చాలా ప్రాధాన్యత ఉంటుంది. మీ కేసులో ఆలస్యమనిపిస్తే మీరు వెంటనే వారిపై అధికారులకు అనగా 'రీజినల్ మేనేజర్' లాంటి వారిని కలవండి తప్పక త్వరగా చేస్తారు. అప్పటికీ ఫలితం రాకుంటే ఒక లీగల్ నోటీస్ ఇవ్వండి. దాని తర్వాత వినియోగదారుల ఫోరంలో కేసు వేసుకోవచ్చు. కాని బ్యాంక్ ఉన్నతాధికారులతోనే మీ పని కావచ్చు.

ఆస్థిలో సమాన భాగం ఉంటుందా?

నా వయస్సు 32 సంవత్సరాలు. తులేఖుర్దు గ్రామ నివాసిని. నేనొక నిరుద్యోగిని. మా నాన్నకు ఇద్దరం కుమారులం. మా అన్నయ్య స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగి. మా అమ్మ మరణించి 14 సంవత్సరాలు దాటింది. మా నాన్న చాలా ముసలి వారు. ఆయనకు ఏమీ చాతకాదు. మా అన్నయ్య, మా నాన్న నన్ను పెళ్ళి చేసుకోమని బాగా ఒత్తిడి చేస్తున్నారు. నా పెళ్ళి చేసే బాధ్యత మా నాన్నదా, మా అన్నయ్యదా? మా అన్నయ్యకు సిటీ దగ్గరలో సొంత ఇల్లు ఉంది.అందులో నాకు వాటా ఉంటుందా. ఉండదా? నాన్న సంపాదించిన దాంట్లో మాత్రం వాటా కావాలట. ఆయన భాగంలో నాకు ఇవ్వడంట. నేనేమి చేయాలి.

– ఒక పాఠకుడు

మీకు ఈ పాటికే పెళ్ళి వయసు దాటిపోయింది. మీ నాన్న, అన్నగారు బలవంతం చేస్తున్నారు అని కాకుండా, మీకు పెళ్ళి చేసుకోవాలని ఉంటే వెంటనే పెళ్ళి చేసుకోండి. వాళ్ళకోసం కాదు. పెళ్ళి మీ కోసమే అనేది మరవకండి. ఎత్తుకునే వాడికి ఎన్నయినా బాధ్యతలుంటాయి. ఎత్తుకోని వాడికి ఏ బాధ్యతలుండవు. మేజర్ అయిన మీకు పెళ్ళి చేసే బాధ్యత తండ్రిదా, అన్నదా అనేది లేదు. అయినా ఇద్దరు ఒత్తిడి చేస్తున్నారంటూ.. ఎవరి బాధ్యత అనే ప్రశ్న ఉద్భవించదు. ఇల్లు మీ అన్నయ్యదే అంటున్నారు. అతని స్వార్జితమైతే మీకు రాదు. ఉమ్మడి ఆస్థిలో నుండి తాను ఇల్లు నిర్మించి ఉంటే అది మీరు రుజువు చేయగలిగితే వాటిని పొందవచ్చు. తండ్రి ఆస్తి నుండి మాత్రం ఇరువురికి సమాన హక్కులుంటాయి.

– జి.ఎల్.నరసింహారావు

హైకోర్టు న్యాయవాది

రుచి

కావలసిన పదార్థాలు:

బియ్యం	: అర కిలో
పంచదార	: 300 గ్రాములు
కొబ్బరికాయ	: ఒక మాదిరిది ఒకటి
నూనె	: అర కిలో
యాలుక్కాయలు	: మూడు

పచ్చి బూరెలు

చేసే విధానం: బియ్యాన్ని ఒక రోజు నానబెట్టాలి. దీనిని మిక్సీలో గాని, తడిబియ్యం మరలో కానీ పిండి పట్టించాలి. పిండిని రెండు సార్లు జల్లించుకోవాలి. ఆ పిండిలో పంచదార, పచ్చి కొబ్బరి తురుమును కలపాలి. ఇలా కలిపిన మిశ్రమాన్ని రెండు గంటలపాటు మూత పెట్టి ఉంచాలి. ఇప్పుడు పంచదార కరిగిందేమో పరిశీలించాలి. పంచదార పూర్తిగా కరగకపోతే ఇంకొంచెం సేపు ఉంచాలి. ఇప్పుడు ఆ పిండిని చిన్నచిన్న ఉండలుగా చేసి బూరెలు ఒత్తుకొని నూనె కాగిన తరువాత లైట్ బ్రౌన్ కలర్ వచ్చేలా కాల్చుకోవాలి. వీటిని మరీ ఎక్కువగా కాల్చితే బాగుండవు.

కారం చెక్కలు

చేసే విధానం: బియ్యం పిండిని ముందుగా జల్లించుకోవాలి. పెసర పప్పును ఒక గంట నానబెట్టాలి. అల్లం, మిరపకాయలను మెత్తని పేస్టులా చేసుకోవాలి. బియ్యం పిండిలో నానిన పెసరపప్పును, అల్లం, పచ్చి మిరపకాయ మిశ్రమాన్ని, డాల్డాను, జీలకర్రను (జీలకర్రను చేతిలో వేసుకొని నలిపితే మంచి సువాసన వస్తుంది.), తగినంత ఉప్పును వేసి బాగా కలపాలి. ఇప్పుడు పిండిని నాలుగు సమాన భాగాలుగా చేసుకొని ఒక్కో భాగం చొప్పున నీళ్ళతో కలుపుకుంటూ చెక్కలను తయారుచేసి బంగారు రంగు వచ్చేలా నూనెలో కాల్చాలి. పిండిని ఎప్పటికప్పుడు కలుపుకుంటే చెక్కలు బాగా గుల్లగా వస్తాయి. వీటిని పూరీ ప్రెస్ మీద పాలిథిన్ పేపరు వేసి ఎప్పటికప్పుడు ఆ కాగితానికి కొంచెం నూనె రాసుకుంటూ చేసుకుంటే చాలా త్వరగా అయిపోతాయి.

కావలసిన వస్తువులు:

బియ్యం పిండి	:	ఒక కిలో
పెసరపప్పు	:	పావు కిలో (పొట్టు లేనివి)
డాల్డా లేదా వెన్న	:	200 గ్రాములు
అల్లం	:	50 గ్రాములు
పచ్చి మిరపకాయలు:		ఐదారు
జీలకర్ర	:	ఒక టేబుల్ స్పూన్
ఉప్పు	:	తగినంత
నూనె	:	ముప్పావు కిలో

స్వర్ణలత, గుంటూరు

శుభవార్త



ఎన్నికల

ప్రింటింగ్ ప్రచార సామాగ్రి కొరకు చూస్తున్నారా ?

తెలుగుదేశం

కాంగ్రెస్

టి.ఆర్.ఎస్.

బి.జె.పి.

సి.పి.ఐ.

సి.పి.ఐ.(యం)

పోస్టర్ నుండి పోల్ స్లిప్స్ వరకూ అన్ని రకముల ప్రింటింగ్ ప్రచార సామాగ్రి ఒకే చోట లభించును.

ప్రజాశక్తి

డైలీ ప్రింటింగ్ ప్రెస్

గత 20 సం॥లుగా ప్రింటింగ్ రంగంలో ప్రముఖ స్థానం సాధించిన "ప్రజాశక్తి" డైలీ ప్రింటింగ్ ప్రెస్" ప్రచార ప్రింటింగ్ సామాగ్రి సప్లై చేయుటకు మీ ముందుకు వస్తున్నది.

ప్రతి మండలంలో ప్రతినిధి గల ఏకైక ప్రింటింగ్ ప్రెస్ - ప్రజాశక్తి. ఆర్డర్స్ తీసుకోవడం నుండి ప్రింటింగ్ మెటీరియల్ మీ ముంగిట చేర్చే వరకూ మా ప్రతినిధిది పూర్తి బాధ్యత. దూర ప్రయాణాల బాధలేదు. దళారీల సమస్య లేదు. డిజైనింగ్ కోసం, ఫిల్ముల కోసం, ప్రెస్‌ల కోసం వెదుకులాట లేదు. తక్కువ సమయంలో సరసమైన ధరలతో క్వాలిటీ ప్రింటింగ్ ప్రచార సామాగ్రి పొందండి. మీ విజయాన్ని సుస్థిరం చేసుకోండి.

వివరములకు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్

1-1-60/2, ఎం.బి.భవన్, ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.

ఫోన్: 27660502, 27616284, 27605446. ఫ్యాక్స్: 27639921. సెల్: 98485 32372, 98481 23545